
www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



20 రాజన్న సిరిసిల్ల

శనివారం | 19-8-2017

- అసెంబ్లీ అంటే ప్రతిపక్షాలు పారిపోతున్నాయి...
- తెలంగాణ కోటి ఎకరాల మాగాణి కాబోతోంది
- జిల్లాలో 2 లక్షల ఎకరాలకు సాగునీటితో సస్యశ్యామలం
- తాటి చెట్ల పెంపకానికి సొసైటీకి ఐదెకరాల భూమి
- త్వరలో అపెరల్ పార్కు సీఎం చేతుల మీదుగా శంకుస్థాపన
- కరెంట్ వద్దని ధర్నాలు చేసే పరిస్థితి వచ్చింది
- సిరిసిల్ల నేత కార్మికులకు రూ. 225 కోట్ల బట్ట ఆర్డర్లు
- సిరిసిల్ల, పాలమూరు జిల్లాల్లో కృషి విజ్ఞాన కేంద్రాలు
- పురపాలక, ఐటీ శాఖ మంత్రి కే తారకరామారావు

సిరిసిల్లకు వ్యవసాయ కళాశాల మంజూరు



పాలిటెక్నిక్ కళాశాల భవనానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రులు

- ఉద్యానవన పంటలపై రైతులు దృష్టి పెట్టాలి
- మంత్రి కేటీఆర్ రాష్ట్రానికి ఆశాకిరణం
- వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాసరెడ్డి

◆ ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల

9



రాష్ట్రానికి సిరిసిల్ల ఆదర్శంగా ఉండాలి



మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్, పాల్గొన్న పోచారం, ఎంపీ వినోద్

8

'డబుల్ బెడ్ రూం'లు కట్టివ్వాలి..

- గుడిసెవాసుల ర్యాలీ, కలెక్టరేట్ ఎదుట ధర్నా

◆ సిరిసిల్ల టౌన్

3



సిరిసిల్లలో గుడిసెవాసుల ర్యాలీ

పార్లమెంటరీ పరిధిలో రోడ్లన్నీ జాతీయ రహదారులే..



- జాతీయ రహదారుల భూసేకరణకు ప్రజలు సహకరించాలి
- రెండేళ్లలో మనోహరాబాద్ - కొత్త పల్లి రైలు పనులు
- ఎంపీ వినోద్‌కుమార్

◆ సిరిసిల్ల రూరల్

6

రాష్ట్రంలో తండ్రీకొడుకుల రాజ్యం నడుస్తోంది



- ఇసుక మాఫియాపై చర్యలెందుకు తీసుకోలేదు
- త్వరలోనే పార్లమెంట్‌లో గాంధీ విగ్రహం వద్ద నిరసన
- నేరెళ్ల బాధితులను పరామర్శించిన పొన్నం

◆ వేములవాడ టౌన్

5



మధుర స్మృతులు శాశ్వతం..




- అనుబంధాలకు వారధిగా ఫొటోగ్రఫీ
- నేడు ఫొటోగ్రఫీ డే

20

దోమల నివారణ
చర్యలు చేపడుతున్నాం

● డాక్టర్ చంద్రశేఖర్, జిల్లా మలేరియా అధికారి



ఇంటర్వ్యూ

సిరిసిల్ల రూరల్ : జిల్లా వ్యాప్తంగా దోమల నివారణకోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నాం. గ్రామాల్లో ప్రత్యేక క్యాంపులు నిర్వహించి జ్వర పీడితుల నుంచి రక్త నమూనాలు సేకరిస్తున్నాం. అలాగే మలేరియా అధికంగా ప్ర బలే గ్రామాల్లో ముందస్తు వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నాం. పారిశుధ్యంపైప్రజలకు అవగాహన కార్యక్రమాలను చేపడుతున్నామని రాజన్న సిరిసిల్ల జిల్లా మలేరియా అధికారి డాక్టర్ చంద్రశేఖర్ ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

ఆంధ్రజ్యోతి : జిల్లాలో దోమల నివారణ కార్యక్రమాలు చేపడుతున్నారా...?

చంద్రశేఖర్ : జిల్లా వ్యాప్తంగా ఉన్న 13 మండలాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని గ్రామాల్లో దోమల నివారణ కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నాం. ప్రస్తుతం గ్రామాల్లో మురికి కాలువలు, నీటి గుంతలు లేకుండా ఇప్పటి నుండే చర్యలు తీసుకుంటున్నాం. వర్షాలు పడితే నీరు నిల్వ కుండా చూసున్నాం. నీరు అధికంగా ఉండే ప్రాంతాల్లో దోమణ నివారణ కోసం మందులను స్ప్రే చేయిస్తున్నాం. నీటి గుంతల్లో ఆయిల్ బాల్స్ వేయడంతో సెప్టిక్ ట్యాంక్ గొట్టాలకు దోమ తెరల గ్లౌజులను వేయించేందుకు ఏర్పాటు చేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి : రక్త నమూనాలు సేకరిస్తున్నారా..?

చంద్రశేఖర్ : జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆధారంగా జ్వరాలతో బాధపడుతున్న వారికి రక్తనమూనాలను సేకరిస్తున్నాం. గ్రామంలో గ్రామ హెల్త్ అసిస్టెంట్, ఏఎన్ఎంలు కలిసి ప్రతినెల 25 మందికి రక్త నమూనాలు సేకరించే విధంగా ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టాం.ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా రక్త నమూనాలను సేకరిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి : పారిశుద్ధ్యంపై అవగాహన కల్పిస్తున్నారా...?

చంద్రశేఖర్ : మలేరియా నివారణ కోసం జిల్లాలో ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయితీరాజ్, రెవెన్యూ, గ్రామ ప్రజాప్రతినిధుల సహకారంతో గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమాలను ముందస్తుగా చేపడుతున్నాం. వర్షాకాలంలో దోమలు విజృంభిస్తాయని ముందస్తుగా ప్రజలు రక్షణ చర్యలను తీసుకోవాలని అవగాహన కల్పిస్తున్నాం. మలేరియా ప్రబలిన గ్రామాల్లో ముందస్తుగా అవగాహన కల్పిస్తే ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించడంతో పాటు ఇంటింటికి వెళ్లి నీటి నిల్వలు లేకుండా చూసి అవగాహన కల్పిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి : వైద్య శిబిరాలు కొనసాగుతున్నాయా...?

చంద్రశేఖర్ : జిల్లావ్యాప్తంగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు తయారు చేశాం. గతం సంవత్సరం మలేరియా ప్రబలినా ప్రాంతాల్లో ముందస్తుగా వైద్య శిబిరాలను కొనసాగిస్తున్నాం. పాతలిస్టు ఆధారంగా జ్వర పీడితులకు రక్త నమూనాలు సేకరిస్తున్నాం.

కురులు... మగువులకు సిరులు..


● మారుతున్న అతివల హెర్ స్టైల్

● శుభకార్యాలు...పండుగ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణ





ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల: అతివలు తమ కురులను అల్లుకోవడంతోనే సరిపెట్టడం లేదు. ఆధునికతను జోడించి రకరకాల డిజైన్లతో తమ ముఖాకృతికి అనుగుణంగా తీర్చిదిద్దుకుంటున్నారు. ఆడపడుచులు అంటేనే అందం అన్నట్లుగా ముస్తాబవుతున్నారు. చీరకు తగ్గట్లు రకరకాల బ్లౌజ్ డిజైన్లను చేసుకుంటున్నారు. ఆకర్షణకు మరింత అందాన్ని పెంచుతూ తమ కురులనుమార్చుకుంటున్నారు. మహిళలకు అందమైన జడలు, అల్లికల కోసం కూడా బ్యూటీపార్లర్లలో సేవలందిస్తున్నారు. గతంలో నల్లని జుట్టు ఉంటేనే గొప్పగా భావించేవారు. ఇప్పుడు నల్లనిజుట్టుకు బదులు రకరకాల రంగులను కూడా ఉపయోగిస్తున్నారు. ఖరీదైన దుస్తులు వేసుకున్నా కూడా అందుకు తగ్గ రీతిలో హెర్‌స్టైల్‌ను చూపించడానికి తాపత్రయపడుతున్నారు. అమ్మాయిలు లాంగ్ బాడ్జ్ కటింగ్‌కు ఇష్టపడుతున్నారు. ముఖ్యంగా సిల్వర్, గోల్డ్ రంగులను కూడా వెం ట్రుకలకు వేసుకుంటున్నారు.అతివల హెర్ స్టైల్‌కు వంద రూపాయలనుంచి వెయ్యి రూపాయల వరకు కూడా ఖర్చు చేస్తున్నారు. హెర్‌కలరింగ్‌లో కూడా ఎన్నెన్నో ఫ్యాషన్లు పాటిస్తున్నారు. బ్లూ, రెడ్స్, పర్పుల్, ఎల్లో లాంటి కలర్స్‌ను కూడా ఉపయోగిస్తున్నారు. ఇలా ఎన్నెన్నో రంగులు జుట్టుకు వేసుకుంటూ కనువిందు చేస్తున్నారు.



ఈ జాగ్రత్తలు పాటించాలి.

● ప్రతిరోజు చన్నీటి తలస్నానం చేస్తే జుట్టుకుదుల్లు గట్టిపడుతాయి.

● వేడి నీళ్ల ఎక్కువగా తలకు పోయడం వల్ల జుట్టు కుదుళ్ల వేడికి దెబ్బతిని జుట్టు ఊడిపోతుంది.

● శాంపూల కంటే కుంకుడుకాయ రసంతో తలంటుకోవడం మంచిది.

● రోజుకు వంద ఎంట్రుకలు ఊడిపోయినా వంద వెంట్రుకలు మళ్లీ రావడం ఆరోగ్య లక్షణం.


● జుట్టు ఎక్కువగా పెరగాలంటే ఆకు కూరలను ఎక్కువగా తినడం మంచిది. మాంసం కృతుల ఆహారం జుట్టు పుట్టడానికి, పెరగడానికి మంచిది. మొలకెత్తిన విత్తనాలు ఉదయం తింటే బాగుంటుంది.

● తలస్నానం చేసిన తరువాత జుట్టు పూర్తిగా ఆరిన తరువాతే కొబ్బరి నూనె రాస్తే కుదుళ్ల పాడు చేయకుండా కాపాడుతుంది.

లైఫ్ స్టైల్







● జడలతో కొత్త అందాలు...

- పోకల లావణ్య, గృహిణి



గతంలో కంటే ఇప్పుడు జడలతో కొత్త స్టైళ్లలో రూపొందిస్తున్నారు. యువతులు కూడా దీన్ని ఇష్టపడుతున్నారు. హెయిర్ స్టైల్‌లలో జాగ్రత్తలు పాటించకుంటే కురులు పాడైపోయే ప్రమాదం ఉంది. జుట్టు ఎక్కువగా పెరగాలంటే ఆకుకూరలను ఎక్కువగా తీసుకోవాలి.మాంసం కృతుల ఆహారం జుట్టుపుట్టడానికి, పెరగడానికి మంచిది.



కొండగట్టు ఆలయ సమాచారం

కొండగట్టు శ్రీఆంజనేయస్వామి దేవస్థానంలో పూజల వివరాలు

మల్యాల:

1) ఉదయం 4 గంటలకు సుప్రభాతం
2) ఉదయం 4 గంటల నుంచి 5గంటల 30 నిమిషముల వరకు ఆరాధన
3) ఉదయం 5.30 నిమిషముల నుంచి 6 వరకు బాల బోగ నివేదన, హారతి అనుసంధానం.
4)ఉదయం 6 నుంచి సాయంత్రం 4 వరకు ధర్మదర్శనం.
5)ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు ఆర్జిత సేవలు, నిత్యహారతులు, అభిషేకాలు, అష్టోత్తర శతనామార్చన, సత్యనారాయణస్వామి వ్రతాలు.
6)మధ్యాహ్నం 12గంటల నుంచి 12గంటల 30 నిమిషముల వరకు మహానివేదన, రాజబోగం.
7) మధ్యాహ్నం 12గంటల 30 నిమిషముల నుంచి ఒంటిగంట 30 నిమిముల వరకు సామూహిక భజన, తీర్థ ప్రసాద వితరణ.
8) మధ్యాహ్నం ఒంటి గంట 30 నిమిషముల నుంచి సాయంత్రం



4గంటల 30 నిమిషముల వరకు అష్టోత్తర శతనామార్చన, ధర్మధర్శనం.
9)సాయంత్రం 4గంటల 30 నుండి 6గంటల వరకు స్వామి వారి ఆరాధన, నివేదన అనుసందానం.
10) సాయంత్రం 6నుంచి రాత్రి 8గంటల వరకు ధర్మదర్శనం, కుంకుమార్చన.
11) రాత్రి 8గంటల 30 నిమిషములకు సామూహిక భజన, తీర్థ ప్రసాద వితరణ, కవట బందనం, ఆలయం మూసివేత.

సవరణలతో సహా
జీడీఎస్ కమిటీ రిపోర్టు అమలు చేయాలి

● సీహెచ్ సత్తయ్య, ఏఐజీడీఎస్‌యూ జిల్లా నాయకుడు

సిరిసిల్ల టౌన్ : ఏఐజీడీఎస్‌యూ సూచించిన సవరణతో సహా జీడీఎస్ కమిటీ రిపోర్టు అమలు చేయాలి.గ్రామీణ తపాల ఉద్యోగులందరికీ ఎనిమిది గంటల పని, సివిల్ సర్వెంట్ హోదాను కల్పించాలి. టార్గెట్ల పేరుతో వేధించడం ఆపివేయాలి. పేమెంట్ బ్యాంక్, కోర్ బ్యాంకింగ్ సోల్యూషన్స్ మొదలైన టెక్నాలజీని దృష్టిలో పెట్టుకొని,ఆర్‌పిఎల్ఐ, గ్రామీణ ఉపాధి హామీ పథకంతో పాటు భవిష్యత్‌లో ప్రవేశపెట్టే స్కీములన్నింటినీ పనిభారంలోకి తీసుకోవాలి. 2004 ముందు, తర్వాత నియమింపబడిన జీడీఎస్‌లకు పెన్షన్ ఇవ్వాలి. పదవీవిరమణ చేసిన 161/2 నెలల జీతం గ్రాడ్యూటీ చెల్లించాలి. పదోన్నతులు కల్పిస్తూ ఖాళీగా ఉన్న 25శాతం పోస్టుమెన్ ఉద్యోగాలనుసీనియారిటీ ద్వారా, 25శాతం మెరిట్ ద్వారా భర్తీ చేయాలి. మిగతా 50 శాతం ఎంటీఎస్‌లకు కేటాయించిన ఖాళీలు భర్తీ కాకుండా మిగిలిపోతే ఓపెన్ మార్కెట్ ద్వారా కాకుండా ఆ ఖాళీలను జీడీఎస్‌లచే భర్తీ చేయాలి. 25శాతం పీఏ పోస్టులు జీడీఎస్‌లు పీఏ పరీక్షలు రాయడానికి వయోపరిమితి 40 సంవత్సరాలకు పెంచాలి. జీడీఎస్‌లకు మూడు సార్లు బదిలీ సౌకర్యం కల్పించాలి.



ఉద్యోగి వాయిస్

'డబుల్ బెడ్ రూం'లు కట్టివ్వాలి...

● గుడిసెవాసుల ర్యాలీ, కలెక్టరేట్ ఎదుట ధర్నా

సిరిసిల్ల టౌన్ : డబుల్ బెడ్ రూంలు కట్టివ్వాలంటూ జిల్లాలోని తుర్కాశి, వడ్డెర, బెడ, బుడగ జంగాలకు చెందిన గుడిసెవాసులు భారీ ర్యాలీ నిర్వహించి, కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. శుక్రవారం స్థానిక కార్మిక భవనం నుంచి సీపీఐ ఆధ్వర్యంలో పట్టణ ప్రధాన రహదారుల గుండా ఎర్ర జెండాలతో భారీ ర్యాలీ నిర్వహించి, కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. అనంతరం ఏవో గంగయ్యకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాలో 40 సంవత్సరాలుగా తుర్కాశి, వడ్డెర, బెడ, బుడగ జంగాల పేద కుటుంబాలు గుడిసెల్లో నివాసముంటూ దుర్భర జీవతాలను వెల్లదీస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సీపీఐ జిల్లా ప్రతినిధి బృందం సేర్వే చేసి వాస్తవ విషయాలను ప్రభుత్వం ముందుంచుతున్నామని అర్హత కలిగిన పేదలందరికి డబుల్ బెడ్ రూంలు కట్టి ఇవ్వాలని కోరారు. గత పాలకులు ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోలేవని, ఏ ప్రభుత్వం పట్టించుకొన్న పాపాన పోలేదని ఆరోపించారు. పార్టీలు, ప్రభుత్వాలు మారుతున్న గుడిసెవాసుల జీవితాలు మాత్రం మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మూడున్నర సంవత్సరాల క్రితం అధికారంలోకి వచ్చిన టీఆర్ఎస్ ప్రభుత్వం పిట్ట గూడులాంటి ఇండ్లు కాకుండా కుటుంబమంత ఉండే డబుల్ బెడ్ రూంలు కట్టిస్తామని హామీ నిచ్చిందన్నారు. జిల్లాలోని గుడిసెల్లో నివాసం ఉంటున్న వారి సర్వే చేయించి అర్హులకు డబుల్ బెడ్ రూంలు కట్టించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. నెల రోజులలో తాము ఇచ్చిన ఆధారాల ప్రకారం ప్రభుత్వం స్పందించాలని, లేకుంటే ప్రజా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యుడు బూర శ్రీనివాస్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి మంత్రి చంద్రన్న, ఎఐటీయూసీ జిల్లా నాయకులు లచ్చయ్య, గుడిసెవాసుల సంఘం జిల్లా నాయకులు ఎస్కే గోరేమియా, బాషుమియా, ఎస్కే మోటి, కనకయ్య, పెద్ది రాజు, నూర మల్లేశ్వరి, ఎల్ లత, సాదులల్ పాల్గొన్నారు.

జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు

తంగళ్లపల్లి: బీజేవైఎం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆసక్తి గల క్రీడాకారులు పాల్గొనాలని జిల్లా అధ్యక్షుడు వంశీగౌడ్ కోరారు. ముస్తాబాద్ మండలం పోతుగల్‌లో ఈ నెల 20వ తేదిన ఉదయం 9 గంటలకు పోటీలు ప్రారంభమవుతాయని తెలిపారు. పోటీల్లో పాల్గొనే వారు 16 సంవత్సరాలు నిండిన వారు మాత్రమే అర్హులని గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతిగా రూ.3333లు, ద్వితీయ బహుమతి రూ.2222లు నగదు పారితోషకంతో పాటు రాష్ట్ర స్థాయికి ఎంపికవుతారని అన్నారు. అధిక సంఖ్యలో జట్టు పాల్గొనాలని బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి బూర విష్ణు పిలుపు నిచ్చారు.

మీజిల్స్, రుబెల్లా టీకా పంపిణీ

ఎల్లారెడ్డిపేట : మండలంలోని నారాయణపూర్‌లో విద్యార్థులకు రుబెల్లా టీకాతో పాటు మీజిల్స్ వ్యాక్సిన్‌ను శుక్రవారం పంపిణీ చేశారు. వ్యాధుల నివారణకోసం వీటిని ఆయా పాఠశాలలతో పాటు అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇస్తారని, తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ బుర్ర భాగ్యలక్ష్మి అన్నారు. చిన్నపిల్లల్లో ప్రాణాంతక వ్యాధులు ప్రబలుతున్నందున వీటి నివారణకోసం వ్యాక్సిన్ ను ఇప్పించాలని తల్లిదండ్రులను కోరారు. టీకాలు వేయించడం పిల్లలకు తప్పనిసరి అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కుంకుమ పూజలు

ఇల్లంతకుంట : మండలంలోని జంగమరెడ్డిపల్లె గ్రామసమీపంలోని రామలింగేశ్వర స్వామి ఆలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా కుంకుమ పూజలు జరిగాయి. ఆలయ ప్రాంగణంలో పర్వతవర్ధిని అమ్మవారికి మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.

బీజేపీ మీడియా సెల్ ఇన్‌చార్జిగా సురేష్

ఇల్లంతకుంట : భారతీయ జనతా పార్టీ మండల మీడియా సెల్ ఇన్‌చార్జిగా మండల కేంద్రానికి చెందిన దయ్యాల సురేష్‌ను నియమిస్తున్నట్లు మండలశాఖ అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్‌రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీ సుకవెళ్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న మోసపూరిత వాగ్దానాలపై ప్రజలను చైతన్యవంతులను చేయడానికి కృషి చేస్తానన్నారు.

తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఆలయ స్వాగత తోరణం

గంభీరావుపేట : మండలంలోని సముద్రలింగాపూర్‌లో తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఎల్లమ్మ ఆలయానికి స్వాగత తోరణం నిర్మించేందుకు వారి కుమారులు ముందుకు వచ్చారు. కామిడి ప్రతాపరెడ్డి, రాధాబాయి జ్ఞాపకార్థం వారి కుమారులు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కామిడి సదాశివరెడ్డితో పాటు వారి సోదరులు సదానందరెడ్డి, దేవేందర్‌రెడ్డిలు ఎల్లమ్మ ఆలయ స్వాగత తోరణం నిర్మాణంకు సొంతగా రూ.2 లక్షలు ఇచ్చేందుకు నిర్ణయించారు. శుక్రవారం ఆలయ స్వాగత తోరణ నిర్మాణానికి భూమిపూజ చేశారు. స్వాగత తోరణ నిర్మాణానికి ముందుకు వచ్చిన కామిడి సదాశివరెడ్డిని, వారి సోదరులకు గౌడ సంఘం నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామిడి సదాశివరెడ్డి, వారి సోదరులు సదానందరెడ్డి, దేవేందర్‌రెడ్డి, గంగారెడ్డి, రాజేందర్‌రెడ్డి, గౌడ సంఘం అధ్యక్షుడు ఎర్ర రామాంజనేయులుగౌడ్, కోశాధికారి మల్లుగారి శ్రీనివాస్‌గౌడ్, నాయకులు గోపీనాయక్, అంజాగౌడ్, వార్డు సభ్యులు తదితరులు ఉన్నారు.

దళితులకు మంత్రి ఆదినారాయణరెడ్డి క్షమాపణ చెప్పాలి



గంభీరావుపేటలో మాట్లాడుతున్న దోసల చంద్రం

గంభీరావుపేట : ఆంధ్రప్రదేశ్ మంత్రి ఆదినారాయణరెడ్డి దళితులకు క్షమాపణ చెప్పాలని మాల మహానాడు మండల అధ్యక్షుడు దోసల చంద్రం డిమాండ్ చేశారు. గంభీరావుపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మా ట్లాడుతూ దళితుల పట్ల మంత్రి ఆదినారాయణరెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. తక్షణమే మంత్రి దళితులకు క్షమాపణ చెప్పాలని లేని పక్షంలో దళితులు ఏకమై ఆందోళన చేస్తామని హెచ్చరించారు.. ఈ సమావేశంలో నాయకులు వెంకట్రాజం, భిక్షపతి, దేవరాజు, స్వామి, అనిల్‌కుమార్, నర్సింలు, ముత్తయ్య సత్యం, గణేశ్ తదితరులు ఉన్నారు.

రక్తదాన శిబిరం విజయవంతం

సిరిసిల్ల రూరల్ : సిరిసిల్ల పట్టణంలోని వికాస్ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం విజయవంతమైం ది. పట్టణంలోని గోదావరి, షాలీమర్స్ కంపెనీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ రక్తదాన శిబిరంలో రక్తం ఇచ్చిన వారికి మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి రాపెల్లి రమేష్, చింతోజు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దమ్మ, నాయకమ్మ ఆలయాల్లో ప్రత్యేక పూజలు

గంభీరావుపేట : గంభీరావుపేట మండల కేంద్రంలోని పెద్దమ్మ, నాయకమ్మ ఆలయాల్లో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణ శుక్రవారాన్ని పురష్కరించుకుని మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయాలకు వచ్చారు. మంగళహారతులు, మొక్కులు చెల్లించుకుని భక్తిశ్రద్ధలతో ప్రత్యేకపూజల్లో పాల్గొన్నారు. శ్రావణ శుక్రవారం సందర్భంగా ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

ఘనంగా సర్వాయి పాపన్న జయంతి

● పలు మండలాల్లో జరిగిన వేడుకల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, నాయకులు



కొత్తపల్లిలో సర్వాయి పాపన్న జయంతిని నిర్వహిస్తున్న గౌడ సంఘం నాయకులు

సిరిసిల్ల టౌన్ : సిరిసిల్ల పట్టణం శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం ఆవరణలో శుక్రవారం గౌడ సంఘాల ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సర్వాయి పాపన్న చిత్ర పటానికి నాయకులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బుర్ర నారాయణ, బండారి శ్రీనివాస్, బుర్ర శంకరయ్య, బాలసాని అంజయ్య, పరకాల అంజయ్య, వికృత్తి పర్శరాములు, పర్కాల అంజయ్య, బుర్ర సాయన్న, బుర్ర చిన్న అంజయ్యలు పాల్గొన్నారు.

ఇల్లంతకుంట : సామాన్య కుటుంబంలో పుట్టి పరిపాలకుడుగా ఎదిగిన సర్వాయి పాపన్న జయంతి వేడుకలు మండలంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. మండలకేంద్రంలోని గౌడసంఘ భవనంలో, కందికట్కూర్‌లో సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడిన యోధుడు పాపన్న అన్నారు. అతని ఆశయాల సాధన కోసం కృషిచేయడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీ కొయ్యడ భాస్కర్, ఉపసర్పంచ్ రవీందర్ గౌడ్, గౌడసంఘ అధ్యక్షుడు బండారి రమేష్, వెంకటేశం, దేవయ్య, భాస్కర్, శ్రీనివాస్, బండారి అజయ్, రాజు, శ్రీకాంత్, ముత్యం రాములు, సంతు, అమర్, కిషన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గంభీరావుపేట : మండలంలోని కొత్తపల్లి గ్రామంలో శుక్రవారం సర్దార్ సర్వాయి పాపన్న 367వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేశారు. సర్దార్ పాపన్న చేసిన సేవలను ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు పెద్దూరు దేవగౌడ్, నాగపురి నగేష్‌గౌడ్, వెంకటస్వామి, ప్రశాంత్‌గౌడ్. దర్మపురిగౌడ్, వెంకటేష్‌గౌడ్, రాజేష్, ఎల్లాగౌడ్, ప్రసాద్, నర్సాగౌడ్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

తంగళ్లపల్లి: తెలంగాణ తొలి విప్లవ వీరుడు..దళిత బహుజనులను ఏకం చేసి బహుజన పాలన సాగించిన సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జీవిత చరిత్రను భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందని మాజీ మున్సిపల్ చైర్మన్ ఆడెపు రవీందర్ అన్నారు. శుక్రవారం తంగళ్లపల్లి మండలం కేంద్రంలో కల్లు గీత వృత్తిదారుల సంఘం అధ్వర్యంలో పాపన్నగౌడ్ జయంతి ఉత్సవాలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రవీందర్ మాట్లాడుతూ తెలంగాణ యోధుడైన పాపన్న జయంతి ఉత్సవాలను ప్రభుత్వం అధికారికంగా చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షులు రంగు రాములుగౌడ్, జిల్లా అధ్యక్షులు కందుకూరి రామగౌడ్, రాపెల్లి రమేశ్, సామాల రాజుగౌడ్, గుగ్గిళ్ల శ్రీకాంత్ గౌడ్, కొత్త రవి, అల్వాల లక్ష్మణ్, సుద్దాల కొండయ్య, బండి శేఖర్, నేరెళ్ల నర్సింగం, భైరగోని దేవయ్య, పరకాల సాయితేజ, బండి శ్రీనివాస్, కొండన్నపేట ఆంజనేయులు, సుద్దాల దేవదాస్, తీగల శ్రీనివాస్, బత్తిని శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

ముస్తాబాద్ : మండల కేంద్రంలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముస్తాబాద్ పట్టణ గౌడ సంఘం, బందనకల్, పోతుగల్ గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బందనకల్‌లో సర్వాయిపాపన్న విగ్రహానికి , పోతుగల్, ముస్తాబాద్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.కేక్ కట్ చేశారు. ఈకార్యక్రమంలో వైస్‌ఎంపీపీ శ్రీనివాస్‌రావు, ఎంపీటీసీ గజ్జెల రాజు, మెర్గు అంజాగౌడ్, మెర్గు హన్మాంతగౌడ్, వంగ రాములు, రాజారాం, వంశీగౌడ్, బుర్ర రాములు, కొండ శ్రీనివాస్‌గౌడ్, పల్లె సత్యంగౌడ్, ఉపేంద్ర, వెంకటస్వామి, అక్కపెల్లి సంతోష్‌గౌడ్, వేముల రవి బాలసాని శ్రీను, ఇడీసెంటర్ శ్రీను, బండి ఎల్లం, కంచం నర్సింలు, బాలెల్లం తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: ఎల్లారెడ్డిపేట, వెంకటాపూర్ గ్రామాల్లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 367వజయంతిని గౌడ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఎల్లారెడ్డిపేటలో గౌడ సంఘం నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా సంఘం మండల అధ్యక్షుడు భూత శ్రీనివాస్, ముష్కం దత్తాద్రిలు మాట్లాడుతూ సర్వాయి పాపన్న గౌడ్ బీసీల కోసం ఎంతో కృషిచేశాడని అన్నారు. గోల్కోండను ఏలిన మహావీరుడని కొనియాడారు. ఆయన విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా వెంకటాపూర్ గ్రామంలోని పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించి వేడుకలను జరుపుకున్నారు. ప్రభుత్వం జయంతిని అధికారికంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పొన్నాల మంజులామల్లారెడ్డి, ఎంపీటీసీ ఉమారమేశ్, నాయకులు పందిర్ల లింగంగౌడ్, ఎల్లాగౌడ్, శ్రీనివాస్, లచ్చాగౌడ్, రమేశ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సయ్య, బండారి బాల్‌రెడ్డి, గౌస్, సద్ది లక్ష్మారెడ్డి టీడీపీ నాయకులు నారాయణగౌడ్,శ్రీనివాసశర్మ, తదితరులు పాల్గొన్నారు.

నేతల ఆర్థిక సాయం

ఎల్లారెడ్డిపేట : మండలంలోని రాచర్లగొల్లపల్లికి చెందిన వేముల పెద్ద గంగయ్యకు చెందిన ఇల్లు ప్రమాదవశాత్తు శుక్రవారం నిప్పంటుకోగా ఆయన కుటుంబానికి స్థానిక టీఆర్‌ఎస్ నాయకులు రూ. 3వేలు, 50కిలోల బియ్యాన్ని అందించారు. ఈసందర్భంగా సర్పంచ్ నాజం మాట్లాడుతూ తక్షణ సాయం కింద వీటిని ఇచ్చామని, ప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన గంగయ్య కుటుంబాన్ని ప్రభుత్వం పరంగా ఆదుకుంటామని తెలిపారు. తాత్కాలికంగా పైకప్పుల కోసం రేకులను కూడా అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్ నాయకులు ల్యాగల శ్రీనివాస్‌రెడ్డి, కొండరమేశ్, గణపతి గౌడ్, ప్రకాశ్, దేవాగౌడ్, రాగం ఎల్లయ్య తదితరులు ఉన్నారు.



ఆర్థికసాయం చేస్తున్న నాయకులు

పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు



ఎల్లారెడ్డిపేట హైస్కూల్‌లో సభ్యత్వం పొందుతున్న ఉపాధ్యాయులు

ఎల్లారెడ్డిపేట : ఎల్లారెడ్డిపేటలో పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో శుక్రవారం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి గన్నమనేని శ్రీనివాస్‌రావు, ముత్యాల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని పలు పాఠశాలలను సందర్శించి సభ్యత్వ నమోదును చేయించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంకుపీఆర్‌టీయూ చేస్తున్న కృషిని గుర్తిస్తు ఉపాధ్యాయ వర్గాలు పెద్ద సంఖ్యలో సభ్యత్వం తీసుకుంటున్నారని హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సీపీఎస్ ఉద్యోగుల పట్ల సానుకూలంగా స్పందించి కేంద్రప్రభుత్వంతో చర్చలు జరిపి వెంటనే పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. 398తో నియామకమైన ఉపాధ్యాయుల నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలని, భాషా పండితుల అప్‌గ్రేడేషన్ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దేవిరెడ్డి, క్రిష్ణహరి, పర్శరాములు, జయరాంలు పాల్గొన్నారు.

మోడల్‌స్కూల్‌లో మిగులు సీట్లకు నేడు స్పాట్ అడ్మిషన్

బోయినపల్లి : బోయినపల్లి మాడల్‌స్కూల్‌లో మిగిలి పోయిన సీట్లకు స్పాట్ అడ్మిషన్లు శనివారం నిర్వహించ నున్నట్లు ప్రిన్సిపాల్ సుధాకర్ తెలిపారు. 10వ తరగతిలో రెండు సీట్లు, ఇంటర్ మొదటి సంవత్సరం బైపీసీలో 27, ఎంపీసీలో 21, సీఈసీలో 4 సీట్లు, రెండవ సంవత్సరం బైపీసీలో 15, ఎంపీసీలో 23, సీఈసీలో 6 సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. ఇట్టి సీట్లను స్పాట్ అడ్మిషన్ల ద్వారా భర్తీ చేస్తామని ప్రిన్సిపాల్ తెలిపారు.

కోడలి వేధింపులు భరించలేక అత్త ఆత్మహత్య

బోయినపల్లి : కోడలి వేధింపులు భరించలేక బావిలో దూకి అత్త ఆత్మహత్య చేసుకున్న సంఘటన బోయినపల్లి మండలం విలాసాగర్ గ్రామంలో శుక్రవారం జరిగింది. హెడ్‌కానిస్టేబుల్ నాయుడు తెలిపిన వివరాల ప్రకారం విలాసాగర్ గ్రామానికి చెందిన అమరకొండ అక్కెమ్మ (60) అనే వృద్ధురాలిని ఆమె కోడలు లక్ష్మి గత కొద్దినెలలుగా వేధిస్తుంది. కోడలు వేధింపులు భరించలేని అత్త అక్కెమ్మ గురువారం ఇంట్లో నుండి వెళ్లిపోయి బావిలో దూకింది. కుటుంబసభ్యులు గాలించగా వ్యవసాయ బావిలో శవమై కనిపించింది. మృతురాలు సోదరుడు కనకయ్య ఫిర్యాదు మేరకు లక్ష్మిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ నాయుడు తెలిపారు.

ఒమన్‌లో గుండెపోటుతో వ్యక్తి మృతి

- భూతగాదలే కారణమని కుటుంబ సభ్యుల ఆరోపణ
- కోర్టుకెళ్లిన వ్యక్తి ఇంటి ముందు మృతదేహంతో నిరసన



కుంట స్వామి ఇంటివద్ద బంధువుల ఆందోళన

వేములవాడ టౌన్ : వేములవాడ మండలం హన్మాజీపేట గ్రామానికి చెందిన పెద్దపెల్లి నర్సయ్య (35) అనే వ్యక్తి మంగళవారం ఉదయం ఒమన్ దేశంలో గుండెపోటుతో మృతి చెందినట్లు గ్రామస్థులు, కుటుంబ సభ్యులు తెలిపారు. శుక్రవారం మృతదేహం హన్మాజీపేటకు రావడంతో కుటుంబ సభ్యులు, బంధువులు కలిసి నర్సయ్య మృతదేహాన్ని కుంట స్వామి అనే వ్యక్తి ఇంటి ఎదుట వేసి నిరసన వ్యక్తం చేసారు. గ్రామంలోని నర్సయ్య భూమి తనదేనని కుంట స్వామి ఇటీవల పోలీసులకు ఫిర్యాదు చేసి అనంతరం కోర్టుకెక్కాడు. వివాదం ముదరడంతో ఈ భూమి తనకు దక్కదని భావించిన పెద్దపెల్లి నర్సయ్య ఇటీవలే గల్ఫ్‌దేశం ఒమన్ వెళ్లిపోయాడు. అక్కడే మనోవేదనకు గురై గుండెపోటుతో మరణించాడు. నర్సయ్య మరణానికి కుంట స్వామి కారణమని బంధువులు మృతదేహంతో ఆందోళన చేశారు. రూరల్ ఎస్ఐ రాజశేఖర్, రూరల్ సీఐ మాధవి, తహసీల్దార్ నక్క శ్రీనివాస్‌లు వెళ్లి బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో వారు శాంతించి ఆందోళన విరమించారు.

ఎన్ఐఓఎస్ పరీక్షల సామగ్రి పంపిణీ

చందుర్తి : మండలంలోని వివిధ గ్రామాల సాక్షరభారత్ కోఆర్డినేటర్లకు ఎన్ఐఓఎస్ పరీక్షల సామాగ్రిని శుక్రవారం మండల కోఆర్డినేటర్ అంబాటి శ్రీకాంత్ పంపిణీ చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో చందుర్తి, రుద్రంగి మండలాలకు చెందిన సాక్షర భారత్ కోఆర్డినేటర్లకు పరీక్షా పత్రాల సామాగ్రిని అందజేసినట్లు తెలిపారు. ఈ నెల 20న పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి

చందుర్తి : విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో రాణించాలని జడ్పీటీసీ అంబాటి గంగాధర్, ఎంపీపీ తిప్పని శ్రీనివాస్ అన్నారు. చందుర్తి మండల కేంద్రంలో ఎస్‌జీఎఫ్ క్రీడలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని క్రీడామైదానంలో శుక్రవారం ఆయన ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయులు బోయిని తిరుపతి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్ల మీనయ్య, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మరాఠి మల్లిక్, మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసే టీఆర్ఎస్‌లోకి...: ఎమ్మెల్యే

వేములవాడ టౌన్ : వేములవాడ నియోజకవర్గ అభివృద్ధిని చూసే టీఆర్ఎస్ పార్టీలోకి వలస వస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ చెన్నమనేని రమేష్ అన్నారు. వేములవాడ మండలం నాగయపల్లి గ్రామానికి చెందిన సర్పంచ్ గుంట మల్లమ్మ ఆధ్వర్యంలో శుక్రవారం సుమారు 100 మంది టీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రమేష్ బాబు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేస్తుందన్నారు. రానున్న రోజుల్లో గ్రామపంచాయితీల రూపురేఖలు మారుతాయన్నారు. ప్రతి వార్డుకు సీసీ రోడ్ల నిర్మాణం చేసి చూపెడతమన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యపడుతుందని ప్రజలు బావిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటీసీ గుడిసే శ్రీకాంత్, గడ్డం హన్మాండ్లు, పొలాస నరేందర్, గుంట కిరణ్, గుడిసే విష్ణు, నర్కుల కిషన్‌రావు, తదితరులు ఉన్నారు.

రాష్ట్రంలో తండ్రీకొడుకుల రాజ్యం

● మాజీ ఎంపీ పొన్నం



నేరెళ్ల బాధితులతో మాట్లాడుతున్న పొన్నం ప్రభాకర్

వేములవాడ టౌన్ : తెలంగాణ రాష్ట్రంలో తండ్రీకొడుకుల రాజ్యం నడుస్తుందని కరీంనగర్ మాజీ ఎంపీ, పీసీసీ ఉపాధ్యాక్షుడు పొన్నం ప్రభాకర్ అన్నారు. వేములవాడలో వుంటున్న నేరెళ్ల బాధితులను శుక్రవారం ఆయన పరామార్శించారు. ఈ సందర్భంగా పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌తో బాధితులను పోన్‌లో మాట్లాడించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో పొన్నం మాట్లాడుతూ నేరెళ్ల ఘటనలో గ్రామాస్థుల ప్రాణాలకు కారణమైన ఇసుకమాఫీయపైన మంత్రి కేటీఆర్ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. నేరెళ్ల బాదితులకు అండగా డిల్లీలోని పార్లమెంట్‌లోని గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ నాయకులతో కలిసి నిరసన వ్యక్తం చేస్తామని హెచ్చరించారు. నేరెళ్ల సంఘటన జరిగి నలుబై రోజులు దాటుతున్న సిఎం కేసీఆర్ పట్టించుకోకపోవడం విడ్డూరం అన్నారు. ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం బాదితుల తరుపున ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఎంటని ప్రశ్నించారు. నేరెళ్ల బాదితులను ఉద్దేశించి కవ్వింపు మాటలు మాట్లాడటం సిఎం కేసీఆర్‌కే చెల్లుతుందన్నారు. ఇసుక మాఫీయాకు తమకు ఎలాంటి సంబందం లేదంటూనే ఇసుక మాఫీయాకు కారకులైన వారిపైన చర్యలు ఎందుకు తీసుకోవడంలేదో చెప్పాలన్నారు. నేరెళ్ల ఘటనలో తగులబెట్టిన లారీలు ఎవరివో ఇప్పటికి భయటపెట్టకపోవడం రాష్ట్ర ప్రభుత్వ తీరుకు నిదర్శనం అన్నారు. జైల్లో బాదితులు వున్నప్పుడు ప్రలోబాలక గురిచేసిన టీఆర్ఎస్ పార్టీ నాయకులు ఇప్పుడు వారికి సాయం చేయాలని అనడం హాస్యాస్పదన్నారు. మైకోర్టులో న్యాయ మూర్తుల వాదనతో రాష్ట్ర ప్రభుత్వానికి చెంప పెట్టు లాంటదన్నారు. ఇక హోంమంత్రి నాయిని ఎంమాట్లాడుతున్నాడో అర్థం కావడంలేదని విమర్శించారు. ఆయన తూటా లేని తుపాకి లాంటోడని ఎద్దేవ చేసారు. ఇక సిఎం కేసీఆర్ దళితులని మోహంపై రాసి వుంటుందాని అవహేళన చేసారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు ముడికే చంద్రశేఖర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గుడిసే సదానందం, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నాగం కుమార్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సాగరం వెంకటస్వామి, నాయకులు చిలుక రమేష్, నరాల శేఖర్, పాత సత్యలక్ష్మి, బోందిల్ల మహేష్, గజ్జెల రాజు తదితరులు పాల్గొన్నారు.

వ్యాధుల నివారణకు టీకా తప్పనిసరి

రుద్రంగి : చిన్నారులకు వ్యాధులు సోకకుండా నిరోధించేందుకు టీకాలు తప్పనిసరిగా వేయించాలని లయన్స్‌క్లబ్ జోనల్ చైర్మన్ తీపిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. రుద్రంగి మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్, చైతన్య భారతి పాఠశాలలో విద్యార్థులకు తట్టు, రూబెల్లా టీకాలను శుక్రవారం వేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ తీపిరెడ్డి వెంకట్‌రెడ్డి, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఎర్రం గంగనర్సయ్య మాట్లాడుతూ 9 సంవత్సరాల నుండి 15 సంవత్సరాల లోపు చిన్నారులకు ప్రతి ఒక్కరికి తప్పకుండా ఎమ్ఆర్ టీకాలను వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి సంధ్య, లయన్స్ క్లబ్ సభ్యులు తీగల శశిధర్, గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, పడాల సురేశ్, ఎలిగేటి నరేశ్, గడ్డం వివేక్, పాఠశాల ప్రిన్సిపాల్ హరినాథ్‌రాజు, ఆకుల గంగాధర్, మహిపాల్‌రెడ్డి, ఏఎన్ఎమ్‌లు, ఆశావర్కర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

● **కోనరావుపేట మండలంలో...**

చిన్నారుల్లో వ్యాధులను దూరం చేయడానికే మీజిల్స్, రూబెల్లా వ్యాక్సినేషన్‌లు వేయడం జరుగుతుందని కోనరావుపేట వైద్యాధికారి రవికుమార్ అన్నారు.



విద్యార్థులకు టీకా వేస్తున్న వైద్యులు

కోనరావుపేట మండలంలోని వెంకట్రావుపేట, కొండాపూర్, గొల్లపల్లి, వట్టిమల్ల, బావుసాయిపేట, మామిడిపల్లి గ్రామాల్లో శుక్రవారం పిల్లలకు వ్యాక్సినేషన్ వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చిన్నారి ఎల్లల్లో వచ్చే వ్యాధులను నివారించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. తమ పిల్లలందరికి వ్యాక్సిన్ వేయించాలని కోరారు. ఈ సందర్భంగా 1301 మంది పిల్లలకు వ్యాక్సిన్‌లు వేశారు.

సుద్దాల రహదారికి నిధులు మంజూరు చేయాలి

కోనరావుపేట : వేములవాడ కమాన్ నుండి మర్తనపేటకు వెళ్లే సుద్దాల ప్రధాన రహదారికి ప్రభుత్వం వెంటనే నిధులు మంజూరు చేయాలని కాంగ్రెస్ నాయకులు కచ్చకాయల మహేశ్, బీఎస్పీ నాయకులు నీరటి రవి అన్నారు. సుద్దాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత 20 సంవత్సరాల క్రితం నిర్మించిన తారు రోడ్డు పూర్తిగా చెడిపోయి గుంతలమయంగా మారిందన్నారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు రోడ్డు మరమ్మతులు చేపట్టకపోవడంతో గతుకుల రోడ్డుగా మారి వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. పూర్తిగా రోడ్డు చెడిపోవడంతో వాహనాలు నడిచే పరిస్థితి లేదన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించాలని కోరారు. ఈ సమావేశంలో ఆటోయూనియన్ నాయకులు శ్రీనివాస్, రాజయ్య, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

సర్వాయి పాపన్న ఆశయ సాధనకు కృషి చేయాలి

వేములవాడ : సర్వాయి పాపన్న ఆశయ సాధనకు కృషి చేయాలని నగరపంచాయతీ చైర్‌పర్సన్ నామాల ఉమ అన్నారు. సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా వేములవాడ పట్టణంలోని కోరుట్ల బస్టాండ్ చౌరస్తలో వున్న సర్వాయి పాపన్న విగ్రహానికి బీజేపీ నేత ఆధి శ్రీనివాస్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ పూల మాలలు వేసి నివాళు ఆర్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ బహుజన కులాల వీరుడిగా చరిత్ర సృష్టించిన మహోన్నత వ్యక్తి సర్వాయి పాపన్న అని అన్నారు. గీతాకార్మిక వృత్తి చేసి జీవనం కొనసాగించిన గోప్ప వ్యక్తిగా అభివర్ణించారు. ఆనాటి సాదరణ పరిస్థితులు దోపిడి, పీడనకు, వ్యతిరేకంగా మూకుమ్మడిగా స్థానిక పాలకులకు వ్యతిరేకంగా పోరాటం చేసి మొఘల్ సామ్రజ్య పాలకులకు చమటలు పట్టించిన ధీరుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో నేరెళ్ల తిరుమల్ గౌడ్, జేఏసీ జిల్లా కన్వీనర్ బోజ్జ కనుకయ్య, గౌడ కులస్థులు చంద్రగిరి శ్రీనివాస్, చిలువేరి శ్రీనివాస్, నాయకులు చిలుక రమేష్ తదితరులు పాల్గొన్నారు.



సర్వాయి పాపన్నకు నివాళులర్పిస్తున్న ఆది శ్రీనివాస్



పాపన్నకు పూలమాల వేస్తున్న ప్రతాప రామకృష్ణ

● **బోయిన్‌పల్లి మండలంలో...**

మండల కేంద్రంలో సర్దార్ సర్వాయిపాపన్న 367వ జయంతి వేడుకలు శుక్రవారం గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు కేక్‌ను కట్ చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు మెరుపుల గంగాధర్‌గౌడ్, నల్గొండ అనిల్‌గౌడ్, ముద్దం ప్రసాద్ గౌడ్, గడ్డం కిరణ్, తిరుపతి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కోనరావుపేట మండలంలో...

మండలంలోని నిమ్మపల్లి గ్రామంలో సర్వాయిపాపన్న 367 జయంతి వేడుకలు గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వాయిపాపన్న చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్వాయిపాపన్న గౌడ సంఘం మండల అధ్యక్షుడు దొంతరవేని శ్రీనివాస్ మాట్లాడారు. ఈకార్యక్రమంలో పల్లి శేఖర్, వికృతి అనిల్, లింబయ్య, సంఘం నాయకులు పాల్గొన్నారు.

'సెప్టెంబర్ 1న సామూహిక సెలవులకు సహకరించాలి'

సిరిసిల్ల టౌన్ : సీపీఎస్‌ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని సెప్టెంబర్ 1న సామూహిక సెలవులకు ఉద్యోగులు, ఉపాధ్యాయులు, టీఎస్‌సీపీఎస్ ఇఏ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్ల సునీల్‌కుమార్ కోరారు. శుక్రవారం సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించిలని టీఎస్‌సీపీఎస్‌ఇఏ నాయకులు జిల్లా కలెక్టర్ కృష్ణభాస్కర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోట్టె శ్రీనివాస్, శ్రీధర్‌స్వామి, సంజీవ్, శంకర్, వెంకటేశం, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థను కొనసాగించండి...

●పట్టణ పోలీస్ నూతన భవనాన్ని ప్రారంభించిన కేటీఆర్



మంత్రి కేటీఆర్, వినోద్‌కుమార్‌తో డీఐజీ, ఎస్పీ తదితరులు

సిరిసిల్ల రూరల్ : జిల్లాలో పోలీస్ వ్యవస్థలో మార్పులు తీసుకరావడంతో పాటు పోలీసులు ప్రజలతో ఫ్రెండ్లీ పోలీసింగ్ వ్యవస్థను కొనసాగించాలని రాష్ట్ర, ఐటీ పురపాలకశాఖ మంత్రి కే తారకరామారావు కోరారు. సిరిసిల్ల పోలీస్ స్టేషన్‌లో నూతనంగా నిర్మించిన భవనాన్ని శుక్రవారం మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ విశ్వజిత్ కంపాటి, డీఎస్పీ చంద్రశేఖర్ అవధాని, టౌన్ సీఐ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా సాగిన పర్యటన

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల : అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాల్లో మంత్రులు పోచారం శ్రీనివాసరెడ్డి, కేటీఆర్‌ల పర్యటన ఎంతో ఉత్సహాంగా సాగింది. శుక్రవారం ఉదయం 11.30 గంటలకు సిరిసిల్ల మండలం సర్ధాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన పాలిటెక్నిక్ భవనం, మార్కెట్ గోదాంలను మంత్రులుప్రారంభించారు. పోలీసుల గౌర వందనాన్నిమంత్రి స్వీకరించలేదు. వర్షం పడుతుందని సున్నితంగా తిరస్కరించారు. వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల భవనం ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన బహిరంగసభలో పెద్దూర్, ముష్టిపల్లి గ్రామాల స్వశక్తి సంఘాల మహిళలకు రూ 1.50 కోట్ల బ్యాంక్ లింకేజిని అందించారు. సహకార రంగంలో ఉత్తమ సేవలుఅందించిన వారికి మంత్రులు జ్ఞాపికలు అందించారు. మంత్రుల పర్యటన సందర్భంగా పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు.

సిరిసిల్లలో కురిసిన వర్షం..

● వాయిదా పడ్డా ఎస్‌జీఎఫ్ క్రీడలు



మైదానంలో నిలిచిన నీరు

సిరిసిల్ల టౌన్ : సిరిసిల్లలో రెండు రోజులుగా అడపదడపా కురుస్తున్న వర్షంతో క్రీడా మైదానం తడిచిపోయి వర్షం నీరు నిలిచి పోవడంతో శుక్రవారం ప్రారంభం కావల్సిన ఎస్‌జీఎఫ్ మండల స్థాయి క్రీడలు వాయదా పడ్డాయి. శుక్రవారం ఉదయం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానాన్ని పేట, ఎస్‌జీఎఫ్, వ్యాయామ ఉపాధ్యాయులు పరిశీలించారు. క్రీడా మైదానంలో నీరు నిలిచి, బురదమయంగా ఉండడంతో క్రీడలు నిర్వహించలేమని ఎస్‌జీఎఫ్ మండల అధ్యక్షుడు రాంచందర్‌రావుకు తెలపడంతో క్రీడలను వాయిదా వేశారు. మండలంలోని పాఠశాలలకు సమాచారం అందించారు. వాతవరణం అనుకూలిస్తే రెండు రోజులో తిరిగి క్రీడలను ప్రారంభిస్తామని పేర్కొన్నారు

అభివృద్ధి పనులను పరిశీలించిన మంత్రి పీఎస్

ముస్తాబాద్ : మండలంలోని మంత్రి దత్తత గ్రామమైన చీకోడ్ గ్రామాన్ని మంత్రి కేటీఆర్ పర్సనల్ సెక్రటరీ శ్రీనివాస్ అభివృద్ది పనులను శుక్రవారం పరిశీలించారు.సర్పంచ్ పోతిరెడ్డి రాజయ్య, మాజీ సర్పంచ్ కాంపెల్లి శ్రీనివాస్, ఏపీవో మల్లయ్య, అంగనివాడీ కార్యకర్త మణెమ్మ, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు

మ్యాకల బండ రోడ్డుకు అడ్డంగా రాళ్లు..

తంగళ్లపల్లి: మండలంలోని సారంపల్లి గ్రామం మ్యాకల బండ కాలనీకి వెళ్లే దారికి అడ్డంగా రాళ్లు పెట్టారాని అధికారులు చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు కోరుతున్నారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ ప్రధాన రహదారి నుంచి కాలనీకి గత 60 సంవత్సరాలుగా దారి ఉందని ఇదే దారి గుండా నడుస్తున్నామని తెలిపారు. ఏడాది క్రితం సిసి రోడ్డును వేస్తున్న క్రమంలో స్థలం మాదంటు కొందరు అడ్డుకుని మధ్యలోనే పనులు నిలిపివేయించారని, దారి గుండా నడవకుండా రాళ్లను అడ్డుపెట్టారని తెలిపారు. అధికారులు స్పందించి కాలనీకి దారి ఏర్పాటు అయ్యేలా చర్యలు తీసుకోవాలని గుండి రాములు, గుండి మొండయ్య, దాసరి రాజమల్లు, గుండి సతీష్, గుండి దశరథం, కొల నాగరాజు, కూనవేని నర్సయ్య, కూనవేని పోచయ్య, గోదావరి లక్ష్మిలు కోరుతున్నారు.

పార్లమెంటరీ పరిధిలో

రోడ్లన్నీ జాతీయ రహదారులే

● రెండేళ్లలో మనోహరాబాద్ - కొత్తపల్లి రైలు పనులు ● ఎంపీ వినోద్‌కుమార్

సిరిసిల్ల రూరల్ : కరీంనగర్ పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలోని ప్రధాన రహదారులను జాతీయ రహాదారులుగా మార్పు చేశామని, రహదారుల నిర్మాణం కోసం చేపట్టే భూ సేకరణకు ప్రజలు సహకరించాలని, రానున్న రేండేండ్లలో మనోహరాబాద్ - కొత్తపల్లి రైల్వే పనులు కొనసాగుతాయని కరీంనగర్ ఎంపీ బోయిన్‌పల్లి వినోద్‌కుమార్ అన్నారు. సిరిసిల్ల మండలం సర్ధాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల భవనాల సముదాయాలు ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఎంపీ వినోద్‌కుమార్ మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో రోడ్లన్నీ పాముల వలే వంకర టింకర్లుగా ఉన్నాయని వీటి వల్లనే నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. 60 ఏళ్ల పాలనలో ఎవరూ కూడా రోడ్ల అభివృద్ధిని పట్టించుకోలేదని మంత్రి కేటీఆర్‌తో కలిసి సిరిసిల్ల - సిద్ధిపేట, కరీంనగర్ నుంచి కామారెడ్డి మీదుగా పిట్లం వరకు వరంగల్ నుంచి హుస్నాబాద్ సిద్ధిపేట మీదుగా బీదర్, కామారెడ్డి భాన్సువాడ నుంచి నాందేడ్ వరకు జాతీయ రహదారులను గుర్తించామని అన్నారు. త్వరలోనే రోడ్ల కోసం భూ సేకరణ పనులు ప్రారంభం అవుతాయని ప్రజలు సహకరించాలని అన్నారు. మనోహరాబాద్ - కొత్తపల్లి రైలుమార్గం ముఖ్యమంత్రి కేసీఆర్ కళ అని దానిని సాధించుకునేందుకు కృషి చేయడంతో పాటు



కళాశాల భవనాల సముదాయాలు ప్రారంభించిన పోచారం, కేటీఆర్, వినోద్‌కుమార్ తదితరులు

రూ. 350 కోట్లు మంజూరు చేయించి ప్రధానమంత్రిచే శంకుస్థాపన చేయించాడని మనోహరాబాద్ దాకా పట్టి పనులు పూర్తయ్యాయని అన్నారు. సిద్ధిపేట వరకు భూ సేకరణ జరిగిందని, సిరిసిల్ల వరకు భూ సేకరణ జరగాల్సి ఉందని రెండేళ్లలో ఇది కూడా పూర్తవుతుందని, ప్రజలు సహకరించాలని కోరారు. జిల్లాకు కృషి విజ్ఞాన కేంద్రంతో పాటు 5 లక్షల సామర్థ్యం గల పాల కేంద్రం మంజూరు అయ్యిందని తెలిపారు. అలాగే టెస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు మాట్లడుతూ సహకార వ్యవస్థను బంగారు తెలంగాణ బాటలో నడిపించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని దీనిలో బాగంగానే వ్యవసాయ రంగాన్ని అనుసంధానం చేసి రైతులకు సహకార సంఘాల ద్వారా ఎరువులు, విత్తనాలు, అందించేందుకు కృషి చేసిందని అన్నారు. ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు మాట్లాడుతూ రైతాంగం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ అహర్నిశలుకృషి చేస్తున్నారని మన వనరులను మనం రక్షించుకునేందుకు రైతులు కరెంట్ మోటార్లకు ఆటోమేటిక్‌స్టాటర్లు పెట్టుకోవద్దని సూచించారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ తుల ఉమ మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని రాష్ట్రంలోనే అగ్రస్థానంలో ఉంచేందుకు మంత్రి కేటీఆర్‌కృషి చేస్తున్నాడని కొనియాడారు.

గ్రామీణ తపాలా ఉద్యోగుల వినతి

సిరిసిల్ల టౌన్ : సమస్యలను పరిష్కరించాలంటూ ఏఐజీడీఎస్‌యూనియన్ ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణంలోని సబ్ పోస్టాఫీస్ కార్యాలయం ఎదుట గ్రామీణ తపాల ఉద్యోగుల నిరవధికదీక్షలు శుక్రవారంతో మూడో రోజుకు చేరుకుంది. సిరిసిల్లకు వచ్చిన ఎంపీ బోయనిపల్లి వినోద్‌కుమార్‌ను యూనియన్ నాయకులు, ఉద్యోగులు కలిసి సమస్యలను పరిష్కరించాలని మూడు రోజులుగా నిరవధిక దీక్షలను చేపట్టామని, కేంద్రప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాని కోరారు. ఎంపీని కలిసిన వారిలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు నెల్లట్ల సాయిరాం, సహాయ కార్యదర్శి కొలపూరి అనిల్‌కుమార్, కార్యనిర్వహక కార్యదర్శులు టీ అమరేందర్ గౌడ్, మురళి కృష్ణ, బాలయ్యలు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల నత్తనడకపై కేటీఆర్ ఆగ్రహం

● త్వరలో డయాలసిస్, ఐసీయూ, మాతా శిశు సంరక్షణ కేంద్రాలు ప్రారంభం ● జిల్లా స్థాయి సమీక్ష సమావేశం

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల : సిరిసిల్ల పట్టణ సుందరీకరణ పనులు నత్తనడకగా జరుగుతున్నాయని జూన్2 లోగా పనులు పూర్తి కావాలని నిర్ధేశించుకున్న ఆగస్ట్ 15 దాటిన పనులు అసంతృప్తిగానే ఉన్నాయని పురపాలక ఐటీ శాఖ మంత్రి కే తారకరామారావు ఆగ్రహాం వ్యక్తం చేశారు. శుక్రవారం సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. ప్రధానంగా జిల్లా కేంద్రంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై సుదీర్ఘంగా చర్చించారు. సిరిసిల్ల మున్సిపాలిటీని దేశంలోనే అన్ని రంగాల్లో ఆదర్శంగా తలమానికంగా తీర్చి దిద్దాలని మంత్రి సూచనలు చేశారు. మున్సిపల్ అభివృద్ధి విషయంలో కమిషనర్ కీలకంగా పనిచేయాలని అన్నారు. దేశంలో అత్యుత్తమ విధానాలు అమలు చేస్తున్న నగరాలు పట్టణాలను అధ్యయనం చేసి వాటని సిరిసిల్ల మున్సిపాలిటలో అమలు చేయాలని అన్నారు. సిరిసిల్ల పట్టణంలో రోడ్ల అభివృద్ధి, సుందరీకరణ పనులు నత్తనడకగా జరగడంపై ప్రజారోగ్య శాఖ, సెస్, అర్ అండ్ బీ అధికారులపై ఆగ్రహాం వ్యక్తం చేశారు. చిన్న పట్టణంలో అభివృద్ధి పనుల ఆలసత్వంపై మండిపడ్డారు. జిల్లా కేంద్రానికి వివిధ పనుల కోసం వచ్చే ప్రజలు ఇబ్బందులుఎదుర్కుంటున్నారని అన్నారు. జూన్ 2 నాటిని పనులు పూర్త కావాలనుకున్న మిషన్ భగీరథ పైప్‌లైన్‌లు,విద్యుత్ స్తంభాల మార్పు పనులు పూర్తి చేయకపోవడాన్ని ప్రజా అరోగ్య విభాగం ఇంజనీర్ భద్రయ్య, సెస్ ఎండీ నాంపల్లి గుట్టను ప్రశ్నించారు. రెండు శాఖల పనితీరు సంతృప్తిగా లేదని అన్నారు. ఎప్పటివరకు పూర్తి చేస్తారో నిర్ధిష్టమైన గడువు చెప్పాలని ఆదేశించగా నెలాఖరులోగా విద్యుత్ స్తంభాలు ట్రాన్స్ ఫార్మర్లను మారుస్తామని ఎండీ తెలిపారు. డిసెంబర్ నెలాఖరులోగా మిషన్ భగీరథ పైపులైన్ పూర్తి చేసి కొత్తగా నల్లా కనెక్షన్లు ఇస్తామని తెలిపారు. మిషన్ భగీరథ పైపులైన్‌లు, విద్యుత్ స్తంభాలు మార్చిన చోట అర్‌అండ్‌బీ అధికారులు రోడ్ల పనులు చేపట్టకపోవడంపై మంత్రి మండిపడ్డాడు. జిల్లాలో పనిచేయాలన్న ఉత్సాహం, సంకల్పం, ఆసక్తి ఉంటేనే అధికారులు పనిచేయాలని లేదంలటే వేరే ప్రాంతానికి వెళ్లిపోవచ్చని మంత్రి అన్నారు. సిరిసిల్ల కొత్త చెరువును కోమటి చెరువు మాదిరిగా అభివృద్ధి చేయాలని భావించిన ఆ దిశగా పనులు జరగడం లేని ఇరిగేషన్ ఈఈ ప్రభాకర్‌రెడ్డిని ప్రశ్నించారు.



సిరిసిల్లలో అభివృద్ధి పనులపై సమీక్షిస్తున్న మంత్రి కేటీఆర్

కార్గిల్ లేక్ పరిస్థితి సైతం పిచ్చి మొక్కలు పెరిగి అలాగే ఉందని అన్నారు. సీనరేజ్ ప్లాంట్‌ను సిద్ధం చేయాలని ఆదేశించారు. అంబేద్కర్ , గాంధీ, నేతన్న చౌక్‌లను, రగుడు జంక్షన్‌లను అభివృద్ధి చేయాలని ఆక్టోబర్ 2 నాటికి అంబేద్కర్ గాంధీ చౌక్ కూడళ్లలో జీవం ఉట్టిపడేలాగా ఉండే కొత్త విగ్రహాలను పునఃప్రతిష్టించాలని అన్నారు. హైదరాబాద్‌లో పుట్‌లు నిర్మించిన మాదిరిగా సిరిసిల్లలో నిర్మించాలని, పూల మొక్కలతో అందంగా తీర్చి దిద్దాలని అన్నారు. దీపావళి లోగా సిరిసిల్లలోని అన్నీ ప్రాంతాల్లో ఎల్‌ఈడీ బల్బులు అమర్చాలని అన్నారు, డీవైడర్లను పూర్తి చేయాలని అన్నారు. సిరిసిల్ల ప్రధాన పెద్ద మురికి కాలువ ప్రజలకు ఇబ్బందిగా ఉందని దానిపై కప్పు వేసే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు. మాడ్రన్ మున్సిపాలిటీగా తీర్చి దిద్దాలన అందమైన గ్రీన్ పీల్డ్ ప్రాంతాలను ఏర్పాటు చేయాలని అన్నారు. పట్టణంలో ఖాళీ గోడలపై పెయింటింగ్ వేయాలని కోరారు. జిల్లా కేంద్రంలో మెరగైన వైదసేవలు అందించడానికి మాతా శిశు సంరక్షణ కేంద్రం, డయాలసిస్ కేంద్రం, ఐసీయూలను త్వరలోనే ప్రారంభించుకుంటామని తెలిపారు. ఎత్తిపోతల పథాలపై సమీక్షిస్తూ 9 వ ప్యాకేజిలో పెండింగ్‌లో ఉన్న 927 ఎకరాలకు సాధ్యమైనంత త్వరాగా సేకరించాలని అన్నారు. ఇతర ప్యాకేజీ పనులు గౌరైల అభివృద్ధి పథకం, దత్తత గ్రామాలు, మిడ్ మానేరు పనులపై సమీక్షించారు. ఈ సమీక్షలో ఎంపీ వినోద్‌కుమార్, జిల్లా కలెక్టర్ కృష్ణభాస్కర్, జాయింట్ కలెక్టర్ యాస్మిన్‌భాషా, టెస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు, డీఆర్వో శ్యాంప్రసాద్‌లాల్, ఆర్డీ పాండురంగ, తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కళాశాల కోసం ఆందోళన కొనసాగిస్తాం

● ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తాం ● మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్: జిల్లా ప్రజల ఆకాంక్షల మేరకు సీఎం కేసీఆర్ తాను ఇచ్చిన హామీని అమలు చేస్తూ కరీంనగర్ ప్రభుత్వ మెడికల్ కళాశాలలను మంజూరు చేయాలని టీపీసీసీ ఉపాధ్యక్షులు, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన ఇక్కడ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నేతలు ఈ జిల్లాకు మెడికల్ కళాశాల కావాలో వద్దో స్పష్టం చేయాలని, ఈ కళాశాల అవసరం ఉందో లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. సీఎం ఇచ్చిన హామీని మూడు సంవత్సరాలైనా అమలు చేయకపోవడంతో తాను ఆమరణ నిరాహార దీక్షకు పూనుకున్నానని, ఐదు రోజుల నిరాహార దీక్ష తర్వాత మొండి వైఖరితో ప్రభుత్వం బలవంతంగా ఆసుపత్రికి తరలిస్తే కాంగ్రెస్ పార్టీ నాయకత్వం చేసిన సూచన మేరకు దీక్షను విరమించానని ఇందుకు సహకరించిన అందరికి కృతజ్ఞతలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మూడు నెలల్లో ఇక్కడ మెడికల్ కళాశాల ఏర్పాటు చేయకపోతే ఆందోళన చేపడతామని ఆయన అన్నారు. సంతకాల సేకరణ, ఉత్తరాలు రాయడంలాంటి అనేక రకాల ఉద్యమ రూపాల్లో ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతామని ఆయన చెప్పారు. మూడు సంవత్సరాలక్రితం సీఎం ఇచ్చినహామీని అమలు చేయాలని కోరుతున్నామే తప్ప కొత్త డిమాండేమి ప్రభుత్వం ముందు ఉంచలేదని ఆయన అన్నారు. కాంగ్రెస్ హయాంలోనే ఇక్కడ మెడికల్ కళాశాల స్థాపించడానికి ఫిజుబిలిటీ లేదని నివేదిక ఇచ్చారని పేర్కొంటున్న ప్రభుత్వం ఆ నివేదికను బయట పెట్టాలని డిమాండ్ చేశారు. 24 గంటల కరెంట్ వద్దని దేశమంతా తెలిసేలా ముఖ్యమంత్రి దృష్టికి వెళ్లేలా రోడ్డెక్కమని ప్రజలకు సూచిస్తున్న మంత్రి కేటీఆర్‌కు తాను ఐదు రోజులు నిరాహార దీక్ష చేస్తే కనిపించలేదా ఆ దీక్షను బలవంతంగా ఎత్తేయడంతోపాటు దీక్షకు మద్ధతుగా వస్తే అణిచివేస్తామని విద్యార్థులను బెదిరించిన విషయం తెలియలేదా అని ప్రశ్నించారు. ఒకవైపు కరెంట్ వద్దని ప్రజలను రోడ్డెక్కమంటూ, మరోవైపు నిరాహార దీక్షను భగ్నంచేసి అణిచివేసే ద్వంద వైఖరి ఏమిటని ఆయన మంత్రిని ప్రశ్నించారు. మీరు చెబుతున్న విధంగా మేం కూడా రోడ్డెక్కి మీ కారు అద్దాలు పగలగొడితే అప్పుడు మీకు తెలిసి స్పందిస్తారా అని ప్రభాకర్ ప్రశ్నించారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న పొన్నం ప్రభాకర్

ప్రభుత్వం వెంటనే మెడికల్ కళాశాలను మంజూరు చేస్తూ ఉత్తర్వులివ్వాలని, లేని పక్షంలో ఏ పోరాటానికైనా వెనుకాడమని ఆయన అన్నారు. విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు డి శంకర్, ఆకుల ప్రకాశ్, వొంటెల రత్నాకర్, కర్ర రాజశేఖర్, ఎలగందుల మునీందర్, బుచ్చిరెడ్డి, పొన్నం సత్యం, మధు, గుగ్గిళ్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

రేపు ఎన్ఐవోఎస్ అక్షరాస్యత పరీక్ష

కరీంనగర్ టౌన్: నేషనల్ లిటరసీ మిషన్(ఎన్ఎల్ఎం) న్యూఢిల్లీ, నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూల్ సంయుక్త ఆధ్వర్యంలో 15వ రౌండ్ ఎన్ఐవోఎస్ అక్షరాస్యత పరీక్షను ఈ నెల 20న నిర్వహించనున్నట్లు జిల్లా వయోజన విద్యా ఉపసంచాలకులు ఎం జయశంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు 10 వేల లక్ష్యం కేటాయించగా ప్రస్తుత అక్షరాస్యత కార్యక్రమంలో నమోదైన అభ్యాసకులందరితోపాటు గత ఐదు దశల్లో సి గ్రేడ్ వచ్చినవారిచే పరీక్ష రాయించడానికి చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లాలోని 1022 గ్రామ పంచాయతీల్లో ఈ పరీక్ష 20 ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. నూతన అక్షరాస్యులు, బడి మధ్యలో మానేసినవారు, ఎన్ఐవోఎస్ పరీక్షలో సీ గ్రేడ్ వచ్చిన వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పేర్కొన్నారు.

విద్యుదాఘాతంతో మహిళకు తీవ్రగాయాలు

కరీంనగర్ టౌన్: నగరంలోని ఐదవ డివిజన్ పరిధిలో శుక్రవారం ఓ మహిళ విద్యుదాఘాతానికి గురై తీవ్రగాయాలపాలైంది. కార్పొరేటర్ కంసాల శ్రీనివాస్ తెలిపిన మేరకు వివరాలిలా ఉన్నాయి. ఆసంపల్లి అనిత (40) ఇంటిపై నిలిచిన వర్షపు నీటిని తొలగించేందుకు ఐరన్ రాడ్‌తో పైకి వెళ్లగా ప్రమాదవశాత్తు ఆ ఇంటిపై నుంచి వెళ్లిన విద్యుత్ తీగెలకు రాడ్ తగులడంతో ఆమె తీవ్రగాయాలతో కుప్పకూలింది. వెంటనే ఆమెను కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు ఆమెను హైదరాబాద్‌కు తీసుకెళ్లాలని సూచించడంతో అక్కడికి తరలించారు.

రౌడీ, అనుమానిత షీటర్ల బైండోవర్

రామడుగు: రామడుగు మండలంలోని మూడు గ్రామాలకు చెందిన ఒక రౌడీ, ముగ్గురు అనుమానిత షీటర్‌ను తహసీల్దార్ ముబీన్ అహ్మద్ ఎదుట బైండోవర్ చేసినట్లు ఎస్ఐ నరేశ్‌రెడ్డి తెలిపారు. వన్నారంకు చెందిన రౌడీ వరాల రాములు గోపాల్ రావుపేటకు చెందిన గంగాధర వెంకటేష్, రేణికుంట గంగయ్య, వెలిచాలకు చెందిన మచ్చ కిరణ్ అనే అనుమానితులను గణేష్ నవరాత్రోత్సవాలు, భక్రీద్‌ల సందర్భంగా బైండోవర్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

అలాగే మండలంలోని మోతె వాగు నుంచి అక్రమంగా రవాణా చేస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఎస్ఐ నరేశ్‌రెడ్డి తెలిపారు..

ఎంఆర్ వ్యాక్సిన్ వికటించి బాలికకు అస్వస్థత

● జ్వరం ఉన్నప్పుడు వ్యాక్సినేషన్ నిలిచిన మాటలు.. ● ప్రాణపాయ స్థితిలో బాలిక



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శరణ్య

మల్యాల : ఒక టీకా రెండు వ్యాధుల నయం నినాదంతో వేసిన మీజిల్స్, రుబెల్లా వ్యాక్సిన్ వికటించింది. దీంతో ఏడవ తరగతి చదువుతున్న బాలిక తీవ్ర అస్వస్థతకు గురై ప్రాణపాయ స్థితికి చేరుకుంది. మాటలు నిలిచిపోగా జగిత్యాల ఏరియా ఆసుపత్రికి తరలించారు. మల్యాల మండల కేంద్రానికి చెందిన రాపల్లి వెంకటేష్, చంద్రకళల కుమార్తె శరణ్య(12) మల్యాలలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఏడవ తరగతి చదువుతోంది. గురువారం ప్రభుత్వం 9నుంచి 17ఏళ్ల లోపు చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సినేషన్ ప్రారంభించగా మల్యాలలోని శరణ్యకు కూడా వ్యాక్సిన్‌ను వైద్య సిబ్బంది వేశారు. కాసేపటికే జ్వరం వచ్చింది. వైద్య సిబ్బందికి సమాచారం ఇవ్వలేదు. పాఠశాలలోనే బిస్కెట్ ప్యాకెట్, జ్వరం టాబ్లెట్ అందించి కాపేపు విశ్రాంతినిచ్చారు. సాయంత్రం ఇంటికి వెళ్లిన శరణ్య పరిస్థితి తీవ్రమైంది. మరునాడు ఉదయం మాటలు కూడా మాట్లాడలేని పరిస్థితికి చేరుకుంది. దీంతో తీవ్ర ఆందోళనకు గురైన తల్లిదండ్రులు స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రికి తీసుకువెళ్లగా వారి సూచనల మేరకు జగిత్యాలలోని ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ పలు వైద్య పరీక్షలు నిర్వహించి వైద్యం అందించారు. అయినప్పటికీ మాటలు రాకపోగా కరీంనగర్‌లోని ఆసుపత్రికి తరలించారు. జగిత్యాల ఏరియా ఆసుపత్రిలో జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు, ఎంఈవో రాఘవరెడ్డి, ఎంపీటీసీ వెంకన్నలు దగ్గరుండి వైద్య సేవలు పర్యవేక్షించారు. బాలికను పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

జ్వరం వచ్చిందని చెప్పింది..

శరణ్య తల్లి చంద్రకళ

పాఠశాలలో వ్యాక్సినేషన్ అనంతరం ఇంటికి వచ్చిన తరువాత జ్వరం వచ్చిందని చెప్పింది. వ్యాక్సిన్ వేశాక జ్వరం మామూలే కదా అనుకున్నాం. ఇంజక్షన్ అంటే శరణ్యకు చాలా భయం. శరణ్య పరిస్థితి ఆందోళన కలిగిస్తోంది.

వ్యాక్సిన్ వేసేటప్పుడు బాగుంది..

అరుణ్ కుమార్, వైద్యులు, పీహెచ్‌సీ మల్యాల

శరణ్యకు ఎంఆర్ వ్యాక్సిన్ వేసేటప్పుడు జ్వరం రాలేదు. తరువాత కొంచెం జ్వరం వచ్చిందని అన్నారు. సీజనల్ వైరస్ వల్ల ఆమె అస్వస్థతకు గురైనట్లు తెలుస్తోంది. ప్రస్తుతం చికిత్స పొందుతుంది.

21న డీఎస్ఈ ముట్టడిని విజయవంతం చేయండి

సుభాష్‌నగర్: తెలంగాణ ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 21న తలపెట్టిన డీఎస్ఇ ముట్టడిని విజయవంతం చేయాలని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మీసాల మల్లిక్ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. గత ప్రభుత్వం 26559 మెమో ద్వారా రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులకు తీవ్రమైన అన్యాయం చేసిందని పేర్కొన్నారు.

342 జీవో ద్వారా అర్హులైన ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులు ఉన్నత చదువులు చదువుకునేందుకు 1977లో సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా అప్పటి ఐఏఎస శంకరన్ జీవో విడుదల చేశారని తెలిపారు. 342 జీవో ద్వారా చాలా మంది ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులు ఉన్నత చదువులు చదివి జూనియర్ లెక్చరర్లు, ప్రొఫెసర్లు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు అయ్యారని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయుల ప్రమోషన్లు చేసి ఓర్వలేని కొన్ని ఉపాధ్యాయ సంఘాలు తప్పుడు సమాచారంతో అప్పటి ప్రభుత్వానికి వినతిపత్రాలు సమర్పించి తప్పుదోవ పట్టించి 26559 మెమో తీసుకువచ్చి ఎస్సీ, ఎస్టీ ప్రమోషన్లు దెబ్బతీశారని ఆరోపించారు. 26559 మెమోను రద్దు చేయాలని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం అనేక వినతిపత్రాలు సమర్పించినా పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులకు అన్యాయం చేస్తున్నాయని అందుకే 21న డీఎస్ఇ ముట్టడి కార్యక్రమాన్ని తలపెట్టినట్లు తెలిపారు.

ఉరేసుకుని వృద్ధుడి ఆత్మహత్య

సారంగాపూర్ : ఒంటరితనం తట్టుకోలేక మనస్థానం చెంది మండల కేంద్రానికి చెందిన చెట్లపల్లి ఎల్లయ్య(70) అనే వృద్ధుడు శుక్రవారం ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎల్లయ్య భార్య చాలా ఏళ్ల క్రితం మృతి చెందింది. ఎల్లయ్యకు ముగ్గురు కొడుకులున్నారు. వారికి పెళ్లిళ్లు చేశాడు. భార్య చనిపోయినప్పటి నుంచి ఒంటరి జీవితం గడుపుతున్నాడు. శుక్రవారం ఉదయం ఇంట్లో కనిపించకపోవడంతో కొడుకులు గాలించారు. తన పొలం వద్ద చెట్టుకు ఉరివేసుకుని మృతి చెంది కనిపించాడు. వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలాన్ని ఎస్సై రణధీర్ కుమార్ పరిశీలించి కేసు నమోదు చేసుకుని పోస్ట్‌మార్టం నిమిత్తం జగిత్యాల ఏరియా ఆసుపత్రికి తరలించారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో ఒకరికి జైలు, జరిమాన

పెద్దపల్లి టౌన్: మద్యం తాగి వాహనం నడిపిన కేసులో వ్యక్తికి శుక్రవారం జూనియర్ సివిల్‌జడ్జి రాజేందర్ పదిరోజుల జైలు శిక్ష, రూ.500 జరిమాన విధించారు. పదిరోజుల క్రితం కమాన్‌చౌరస్తాలో పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా వెస్ట్‌గోదావరిజిల్లా పాలకొల్లు నుంచి మంచిర్యాల జిల్లా బెల్లంపల్లికి కొబ్బరి కాయల లోడ్‌తో వెళ్తున్న లారీని పోలీసులు ఆపారు. డ్రైవర్ ఆపకుండా వెళ్లిపోవడంతో బస్టాండ్ వద్ద ఉన్న పోలీసులకు సమాచారం ఇచ్చారు. అక్కడ ట్రాఫిక్ ఎస్ఐ రవికుమార్ లారీని ఆపే ప్రయత్నం చేసినా అక్కడా తప్పించుకున్నాడు. ఎస్ఐ లారీని వెంబడించి బందంపల్లి వద్ద లారీని పట్టుకున్నారు. డ్రైవర్, క్లీనర్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఇద్దరు చిత్తుగా మద్యం తాగి ఉన్నట్లు గుర్తించారు. వాహనం నడుపుతున్న వ్యక్తికి డ్రైవింగ్ లైసెన్స్‌కూడా లేదు. దీంతో పైడిపాటి దుర్గారావుకు జడ్జి జైలుశిక్ష, జరిమాన విధించారు.

ఎల్లమ్మ దేవాలయంలో చోరీ

బంగారు ఆభరణాలు, నగదు అపహరణ

ఓదెల: మండలంలోని పొత్కపల్లి ఎల్లమ్మ దేవాలయంలో గురువారం రాత్రి గుర్తు తెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారు. ఆలయం తాళం, హుండీని ధ్వంసం చేసి అందులో ఉన్న దాదాపు రూ.3వేలు, ఎల్లమ్మ విగ్రహంపై ఉన్న తులంన్నర బంగారు మంగళసూత్రం, 4 తులాల వెండిమట్టెలు అమ్మవారి వెండి ముక్కుపుడకను ఎత్తుకెళ్లినట్లు గుర్తించారు. ఈ మేరకు పొత్కపల్లి పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేశారు. చోరీ జరిగిన తీరుపై ఇన్‌చార్జి ఎస్ఐ దేవేందర్ పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

మట్టి వినాయకులను పూజిద్దాం

ఉమ్మడి జిల్లాలో 17,750 మట్టి వినాయకుల పంపిణీ

జడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్: పర్యావరణ పరిరక్షణకు ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వినాయక విగ్రహాలను కాకుండా మట్టితో చేసిన విగ్రహాలను ప్రతిష్టించి పూజించాలని జిల్లా ప్రజా పరిషత్ చైర్‌పర్సన్, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి సభ్యులు తుల ఉమ అన్నారు. శుక్రవారం ఉదయం తన నివాసంలో యువజన సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులతో మట్టి వినాయక విగ్రహాల పంపిణీపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మట్టి వినాయకులను మాత్రమే పూజించే విధంగా ప్రజల్లో చైతన్యం తీసుకరావాలని కోరారు. నగరాల్లో, గ్రామాల్లో సామూహికంగా జరిపే గణపతి నవరాత్రి ఉత్సవాలకు ప్లాస్టర్ ఆఫ్ పారీస్‌ను దూరం ఉంచి మట్టి ప్రతిమలనే వాడలని పిలుపునిచ్చారు. ఇందుకోసం ఉమ్మడి కరీంనగర్ జిల్లావ్యాప్తంగా 17,750 విగ్రహాలను తెప్పిస్తున్నామని, ఇందులో అన్ని రకాల సైజులవి ఉంటాయని అన్నారు. ఆయా మండలాలకు జడ్పీటీసీ సభ్యుల ద్వారా పంపిణీ చేస్తామని అన్నారు. విద్యార్థులు, యువకులు, కాలనీ సంఘాలు, అపార్ట్‌మెంట్ సంఘాలు పెద్ద వినాయకులను ఉచితంగా తీసుకపోవచ్చునని ఆమె తెలిపారు. ప్రకృతిని రక్షించాలని, చెరువులోని నీళ్లను పరిశుభ్రంగా ఉంచాలని అందులోని చేపలు ఇతర జీవరాశులకు హాని లేకుండా చేయాలని, అందుకు మట్టి వినాయకులనే పూజించి నిమజ్జనం చేయాలని ఆమె కోరారు. ఈ నెల 20 నుంచి వినాయకుల విగ్రహాల పంపిణీ చేస్తామన్నారు. ఈ సమావేశంలో మెట్‌పల్లి మండల అధ్యక్షుడు తొగిటి అంజయ్య, దురిశెట్టి ప్రభాకర్, జె అంజయ్య, చందా రామకృష్ణ, కిరణ్‌రావు, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తుల ఉమ

రాష్ట్రానికి సిరిసిల్ల ఆదర్శంగా ఉండాలి

● పురపాలక, ఐటీ శాఖ మంత్రి కె తారకరామారావు ● సిరిసిల్లలో మంత్రి పోచారంతో కలిసి పాలిటెక్నిక్ కళాశాల ప్రారంభం

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల: కాళేశ్వరం ఎత్తిపోతలతో 2 లక్షల ఎకరాలకు సాగునీరు అంది జిల్లా సస్యశ్యామలంగా మారనుందని, సిరిసిల్ల అన్ని రంగాల్లో రాష్ట్రంలోనే ఆదర్శంగా ఉండాలని పురపాలక ఐటీ శాఖ మంత్రి కె తారకరామారావు అన్నారు. సిరిసిల్ల మండలం సర్దాపూర్ వద్ద నూతనంగా రూ. 10 కోట్లతో నిర్మించిన వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల భవనాల సముదాయాన్ని, రూ. 3 కోట్లతో నిర్మించిన వ్యవసాయ గోదాంలను వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాసరెడ్డితో కలిసి ఆయన శుక్రవారం ప్రారంభించారు. సిరిసిల్లలో నూతనంగా నిర్మించిన పోలీస్‌స్టేషన్ భవనాన్ని ప్రారంభించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో కేటీఆర్ మాట్లాడుతూ కులవృత్తుల ద్వారా ఉపాధి పొందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని గొల్ల కుర్మలకు జిల్లాలో మొదటి విడతలో 16,200ల యూనిట్లకు గాను, 2,400ల యూనిట్లను అందించామని తెలిపారు. కలెక్టర్లే గొర్రెలు, చేపపిల్లల కొనుగోలు కోసం ఉరుకులు పరుగుల మీద వెళ్తున్నారన్నారు. పాకాల చెరువు వద్ద పెంచిన తాళ్లను ఇప్పటికే గీత కార్మికులు పరిశీలించారని చెప్పారు. తాటి మొక్కలు పెంచడానికి జిల్లాలోని ప్రతి సొసైటీకి ఐదు ఎకరాల భూమిని కేటాయిస్తామని వెల్లడించారు. భూమితో పాటు ఉచితంగా తాటి మొక్కలు, డ్రిప్ స్పింకర్లను కూడా అందిస్తామని తెలిపారు.

ఒకప్పుడు అసెంబ్లీ సమావేశాలంటే ప్రభుత్వం భయపడుతుం డేదని, ప్రతిపక్షాలు ఎండిపోయిన వరి, మొక్కజొన్న కంకులు పట్టుకొని కరెంట్, సాగునీరు లేదని ప్రదర్శనలు చేసేవారని గుర్తుచేశారు. ఇప్పుడు అసెంబ్లీ ఎలా నడుస్తుందో ప్రజలు గమనించాలని కోరారు. ప్రభుత్వం మాట్లాడుతుంటే వినే ఓపిక లేక ప్రతిపక్షాలే పారిపోతున్నాయని విమర్శించారు. అందుకు కేసీఆర్ నాయకత్వం, అమలు చేస్తున్న పథకాలే నిదర్శనమని స్పష్టం చేశారు. రైతులకు రూ. 70 వేల కోట్లు రుణమాఫీ చేశామని, సిరిసిల్లలోనే రూ. 240 కోట్లు మాఫీ చేశామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వచ్చే ఖరీఫ్ నుంచి ఎకరానికి రూ. 4 వేల చొప్పున రెండు పంటలకు పెట్టుబడి ఇవ్వబోతుందని తెలిసి ఢిల్లీ పెద్దలే నోరెళ్లబెట్టారన్నారు. పంజాబ్‌లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ తెలంగాణలో రుణమాఫీ ఎలా చేశారో తెలుసుకొని రమ్మని బృందాన్ని పంపించిందని తెలిపారు. అది ఇక్కడి కాంగ్రెస్ నాయకులకు మాత్రం అర్థం కావడం లేదని విమర్శించారు.

ఒకప్పుడు కరెంటు కోసం రైతులు సబ్‌స్టేషన్‌లను ధ్వంసం చేసి కేసుల పాలయ్యేవారన్నారు. ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం 24 గంటల కరెంటు ఇస్తామంటే, రైతులే వద్దని ధర్నాలు చేసే పరిస్థితి వచ్చిందంటే, కేసీఆర్ నాయకత్వ పటిమను గుర్తించాలని కోరారు. ఎంపీ వినోద్‌కుమార్ తెలంగాణకు రెండు కృషి విజ్ఞాన కేంద్రాలను మంజూరు చేయించారని, సిరిసిల్ల, పాలమూరు జిల్లాల్లో ఏర్పాటు కాబోతున్నాయని తెలిపారు. నేత కార్మికులకు ప్రభుత్వం నుంచి రూ. 225 కోట్ల ఆర్డర్లు ఇచ్చి ప్రతి నెలా రూ. 15 వేలకు పైగా వేతనం అందించేలా చర్యలు తీసుకున్నామన్నారు. నేత కుటుంబాల ఆడపడుచులకు ఉపాధి అవకాశాల కోసం త్వరలోనే ముఖ్యమంత్రి చేతుల మీదుగా అపెరల్ పార్కును ఏర్పాటు చేసుకోబోతున్నామని స్పష్టం చేశారు. మరమగ్గాల ఆధునీకరణ, యారన్ బ్యాంక్ ఏర్పాటు కాబోతుందని తెలిపారు. సమావేశంలో ఎంపీ వినోద్‌కుమార్, జడ్పీ చైర్మన్ తుల ఉమ, ఎమ్మెల్యే రమేష్‌బాబు, టెస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు, కలెక్టర్ కృష్ణభాస్కర్, వ్యవసాయ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రవీణ్‌రావు, మాజీ ఎమ్మెల్యే ఉచ్చిడి మోహన్‌రెడ్డి, డీఆర్వో శ్యాంప్రసాద్‌లాల్, ఆర్డీవో పాండురంగ, సెస్ చైర్మన్ దోర్నాల లక్ష్మారెడ్డి, గ్రంథాలయ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, జడ్పీటీసీ పూర్మాణి మంజుల, మున్సిపల్ చైర్‌పర్సన్ సామల పావని, ఏఎంసీ చైర్మన్ జిందం చక్రపాణి, జడ్పీటీసీలు శరత్‌రావు, తోట ఆగయ్య, సిద్ధం వేణు, ఎంపీపీలు జూపల్లి శ్రీలత, అక్కరాజు శ్రీనివాస్, గంగసాయవ్వ, ఎలుసాని సుజాత, మాజీ ఎంపీపీ గోపాల్‌రావు, సర్పంచ్ అగ్గిరాములు, మాజీ సెస్ చైర్మన్లు చిక్కాల రామారావు, అల్లాడి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



కళాశాల భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి పోచారం

22న హ్యాండ్‌బాల్ జట్టు ఎంపిక

కరీంనగర్ స్పోర్ట్స్: జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 22న ఉమ్మడి జిల్లా సబ్‌జూనియర్ బాలుర (అండర్-15) జట్టు ఎంపిక పోటీలను నిర్వహించనున్నారు. రామడుగు మండలంలోని జడ్పీహెచ్ఎస్ మైదానంలో ఉదయం 10 గంటల నుంచి పోటీలను నిర్వహించనున్నామని జిల్లా హ్యాండ్‌బాల్ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు జి నర్సయ్య, బాసరవేణి లక్ష్మణ్ తెలిపారు. 1-1-2002 తర్వాత జన్మించిన వారు పోటీలకు అర్హులన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు జనన ధ్రువపత్రంతో పీడీ రవికుమార్‌కు రిపోర్టు చేయాలని తెలిపారు. ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను 29, 30,31 తేదీల్లో రామడుగు మండలం గోపాల్‌రావుపేటలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేస్తామన్నారు. వివరాలకు 9963102377లో సంప్రదించాలన్నారు.

'ఈటలకు 50 లక్షల చెక్కు అందజేత'

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్: స్థానిక రోడ్లు, భవనాల విశ్రాంతి గృహంలో ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్‌కు ఎన్టీపీసీ యాజమాన్యం కార్పొరేట్ సామాజిక భద్రత కార్యక్రమం కింద ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని పాఠశాలలకు డ్యూయల్ డెస్క్‌లను పంపిణీ చేయడానికి 50 లక్షల చెక్కును శుక్రవారం అందజేశారు. డ్యూయల్ డెస్క్‌లకు కోటి రూపాయలు ఇస్తామన్న ఎన్టీపీసీ యాజమాన్యం ఇదివరకే 50 లక్షలు ఇచ్చారని, మళ్లీ ఇప్పుడు ఎన్టీపీసీ హెచ్‌ఆర్‌హెడ్ ఎంఎస్ రమేశ్, సీఎస్సార్ డిప్యూటీ మేనేజర్ ఈ జీవన్‌రాజు 50 లక్షల చెక్కును అందజేశారని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, ఎన్టీపీసీ హెచ్‌ఆర్‌హెడ్ ఎంఎస్ రమేశ్, సీఎస్సార్ డిప్యూటీ మేనేజర్ ఇ జీవన్‌రాజు, ముఖ్య ప్రణాళికా అధికారి సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు



మంత్రికి చెక్కు అందజేస్తున్న ఎన్టీపీసీ అధికారులు

న్యాయమడిగితే థర్డ్ డిగ్రీ ప్రయోగించడమా?

● బాధ్యులైన పోలీసులపై తగిన చర్యలు తీసుకోవాలి ● భూనిర్వాసితుల సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్

లక్ష్మీనగర్: న్యాయం చేయాలని అడిగిన సుందిళ్ల బ్యారేజికి సంబంధించిన భూనిర్వాసితుడిపై పోలీసులు థర్డ్ డిగ్రీ ప్రయోగించి చితకబాదడం ఏమిటని భూనిర్వాసితుల సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, కాంగ్రెస్ రామగుండం కార్పొరేషన్ ఫ్లోర్‌లీడర్ మహంకాళి స్వామి, భూనిర్వాసితుడు చంద్రమోహన్ ప్రశ్నించారు. సుందిళ్ల బ్యారేజ్ నిర్మాణం కోసం మంథని మండలం సిరిపురం గ్రామస్తులు తమ భూములను ఇచ్చారని, నష్టపరిహారం కింద ఎకరానికి రూ.8లక్షలు ఇచ్చారన్నారు. ఇతర ప్రాంతాల్లోని భూనిర్వాసితులకు అదనంగా చెల్లించిన మొత్తాన్ని సుందిళ్ల భూనిర్వాసితులకు వర్తింప చేస్తామని ఒప్పంద సమయంలో అధికారులు మాట ఇచ్చారని వారు తెలిపారు. నష్టపరిహారం చెల్లించిన తర్వాతే పనులు ప్రారంభించాలని తన భూమిలో శాంతియుతంగా నిరసన తెలిపినందుకు చంద్రమోహన్‌పై పోలీసులు థర్డ్ డిగ్రీ ప్రయోగించడం ఎంత వరకు సమంజసమన్నారు. ప్రభుత్వం బాధ్యులైన పోలీసులపై తగిన చర్యలు తీసుకొని బాధితులకు అదనపు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. లేకుంటే మానవహక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో కార్పొరేటర్లు బొంతల రాజేష్, కొలిపాక సుజాత, తానిపర్తి గోపాల్‌రావు, శైలజ, వెంగళ పద్మ, వంగ శ్రీనివాస్, తిప్పారపు శ్రీనివాస్, ముస్తాఫా పాల్గొన్నారు.



మాట్లాడుతున్న శ్రీనివాస్, మహంకాళి స్వామి

మంథని ఎస్సైపై చర్యలు తీసుకోవాలి..

- సీపీకి భూనిర్వాసితుడి వినతి

గోదావరిఖని: తనపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన మంథని ఎస్సై ఉపేందర్‌పై చర్యలు తీసుకోవాలని మంథని మండలం సిరిపురం గ్రామానికి చెందిన భూనిర్వాసితుడు చంద్రమోహన్ రామగుండం పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశాడు. శుక్రవారం సీపీ కార్యాలయంలో అతడు వినతిపత్రం సమర్పించాడు. ఎస్సై ఉపేందర్‌రావు 11వ తేదీన మధ్యాహ్నం పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి తీవ్రపదజాలంతో దూషిస్తూ రోకలి బండలు ఎక్కించి థర్డ్ డిగ్రీ ప్రయోగించారని తెలిపారు. విషయం బయటపెడితే మళ్లీ కేసు పెట్టి జైలుకు పంపుతానని బెదిరించాడని ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈ విషయంపై విచారణ జరిపి ఎస్సై ఉపేందర్‌రావు, సిబ్బందిపై శాఖపరమైన చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని కోరాడు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 1,8

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): బదిలీలు, మార్పులు అసౌకర్యం కలిగిస్తాయి. ప్రియతముల వైఖరిలో మార్పు ఆవేదన కలిగిస్తుంది. ఇంట్లో వేడుకలు, సమావేశాలకు ఏర్పాట్లు చేస్తారు. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): సోదరీ, సోదరుల వైఖరిలో మార్పు ఆవేదన కలిగిస్తుంది. విద్యా సంస్థల్లో ప్రవేశానికి అనుకూలం. రవాణా, ఏజెన్సీలు, స్టేషనరీ, బోధన రంగాల వారు చేపట్టిన పనులు పూర్తిచేస్తారు. ఒక వార్త కలవరపెడుతుంది.

మిథునరాశి: (మే21-జూన్21): ఆర్థిక విషయాలకు సంబంధించి ఒక సమాచారం కలవరపెడుతుంది. సన్నిహితులకు డబ్బు సర్దుబాటు చేయాల్సి వస్తుంది. రుణాలు, పెట్టుబడుల కోసం చేసే ప్రయాణాలు, చర్చలు ఫలిస్తాయి.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): పెట్టుబడులు, పొదుపు పథకాల విషయంలో ఆచితూచి నిర్ణయాలు తీసుకోవాలి. ఆర్థిక వ్యవహారాల్లో సంకల్పం నెరవేరుతుంది. అనుకున్న నిధులు సకాలంలో చేతికి అందుతాయి. లక్ష్యాలు సాధిస్తారు.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో లక్ష్య సాధనకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశం ఉంది. గ్రానైట్, ఫొటోగ్రఫీ, టెక్స్‌టైల్స్, బోధన రంగాల వారికి సంకల్పం నెరవేరుతుంది. ఏదో తెలియని వెలితి మనసును బాధిస్తుంది.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ఆర్థిక వ్యవహారాలు అశాంతికి కారణం అవుతాయి. సన్నిహితులకు సంబంధించి రహస్య సమాచారం తెలుసుకుంటారు. ప్రదర్శనలు, ఉత్సవాల్లో పాల్గొంటారు. ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): పెద్దల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. ఉద్యోగ, వ్యాపారాల్లో సన్నిహితుల సహకారం లోపిస్తుంది. బంధుమిత్రుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. జనసంబంధాలు విస్తరిస్తాయి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి, వ్యాపారాల్లో అంచనాలు తప్పే అవకాశం ఉంది. భవిష్యత్ గురించి వ్యూహరచన చేస్తారు. వృత్తికి సంబంధించిన సమావేశాల్లో పాల్గొంటారు. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): రుణ ప్రయత్నాలు ఫలించకపోవచ్చు. ఆర్థిక విషయాల్లో అంచనాలు తప్పే అవకాశం ఉంది. పన్నుల వ్యవహారాలు ఇబ్బంది పెడతాయి. పాత వస్తువుల రవాణాకు అనుకూలం. గత అనుభవంతో లక్ష్యాలు సాధిస్తారు.

మకరరాశి:(డిసెంబర్22-జనవరి21): పెట్టుబడులు, పందాలు, పోటీల్లో నష్టం సంభవం. ప్రియతముల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): శ్రీవారు, శ్రీమతి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి. సన్నిహితుల సహకారంతో వృత్తి, వ్యాపారాల్లో అనుకున్న పనులు పూర్తి చేస్తారు. విందు, వినోదాల్లో పరిమితి పాటించాలి.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): చిన్నారులు, ప్రియతముల ఆరోగ్యం కలవరపెడుతుంది. వృత్తిపరమైన శిక్షణలో పాల్గొనేందుకు అనుకూలం. కృషి రంగంలో కొత్త అనుబంధాలు ఏర్పడతాయి. విద్య, సృజనాత్మకరంగాల వారికి అనుకూలం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

సిరిసిల్లకు వ్యవసాయ కళాశాల మంజూరు

● ఉద్యానవన పంటలపై రైతులు దృష్టి పెట్టాలి ● మంత్రి కేటీఆర్ రాష్ట్రానికి ఆశాకిరణం ● వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాసరెడ్డి

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల : సిరిసిల్ల పేరులోనే సిరి ఉన్నా గత పాలకుల నిర్లక్ష్యం వల్ల సిరి లేకుండా పోయిందని.... మళ్లీ సిరులను తెస్తున్నామని వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. నా బిడ్డ లాంటి కేటీఆర్ అడిగిన వ్యవసాయ కళాశాలను సిరిసిల్లకు మంజూరు చేశామని అన్నారు. శుక్రవారం సిరిసిల్ల మండలం సర్ధాపూర్‌లో వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలను మంత్రి కేటీఆర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రులను... స్థానిక ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించారు. వేములవాడ ప్రజాప్రతినిధులు మంత్రులకు శ్రీ రాజరాజేశ్వరస్వామి ప్రసాదాన్ని అందించారు.

ఈ సందర్భంగా మంత్రి పోచారం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మంత్రివర్గంలో తెలివిగలవాడిగా, మనందరికీ ఆశాకిరణంగా కేటీఆర్ దొరికాడని కొనియాడారు. 29 రాష్ట్రాల్లో ఐటీ మంత్రిగా దూసుకుపోతున్నాడని, అమెరికా, లండన్‌లో సైతం కేటీఆర్ గురించి చెప్పుకునే స్థాయికి ఎదిగాడన్నారు. సిరిసిల్లలో వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలను ఏర్పాటు చేసుకున్నామని... కళాశాలల్లో చదివిన విద్యార్థులకు 50శాతం విస్తరణ అధికారుల ఉద్యోగాలు ఇస్తామని అన్నారు. రాష్ట్రంలో 11 పాలిటెక్నిక్ కళాశాలలు, ఐదు బీఎస్సీ వ్యవసాయ కళాశాలు, ఒకపుడ్ కాలేజి, ఒక సాంకేతిక కాలేజి ఉన్నాయని అన్నారు. పాలిటెక్నిక్ కళాశాలలో చదివిన విద్యార్థులకు 18 సంవత్సరాలు నిండగానే ఉద్యోగాలు వస్తున్నాయని అన్నారు. వ్యవసాయ అభివృద్ధికి అనుబంధంగా కళాశాలను మంజూరు చేస్తామన్నారు. వ్యవసాయ యాంత్రీకరణలో జిల్లాకు ప్రాధాన్యం ఇస్తామని.. ఎంతమంది అడిగితే అన్ని యంత్రాలు అందిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో 2638 మంది పనిచేస్తున్నారని.. కొత్తగా 1528 మందిని నియమించామన్నారు. వ్యవసాయానికి ప్రత్యేక బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్న ఘనత తెలంగాణ ప్రభుత్వానికే దక్కనుందని వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాసరెడ్డి అన్నారు.

సిరిసిల్ల సభలో పోచారం మాట్లాడుతూ సమైక్య పాలనలో టీడీపీ, కాంగ్రెస్ వల్ల తెలంగాణ బీడు పడిపోయిందని ఇప్పుడు ముఖ్యమంత్రి కోటి ఎకరాలను సస్యశ్యామలం చేయడానికి పూనుకున్నారన్నారు. ఎత్తిపోతల పథకాల ద్వారా శ్రీరాంసాగర్‌కు మళ్లీ జలకళ తీసుకరాబోతున్నారని అన్నారు. 50 లక్షల బోర్లు తెలంగాణలో ఉన్నాయని కడుపు నిండా కరెంటు ఉన్నా భూమిలో నీళ్లు ఉంటే రైతులు ఆత్మహత్యలు ఉండబోవని అన్నారు. కాళేశ్వరం ఎత్తిపోతల పథకం ద్వారా 18 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నామన్నారు. మేడిగడ్డ వద్ద నుంచి 1610 టీఎంసీల నీళ్లు వృథాగా పోతున్నాయని 36 లక్షల భూములు సాగులోకి తేవాలంటే 500 టీఎంసీల నీళ్లు సరిపోతాయని అన్నారు. ఎవరూ ఎన్ని కేసులు వేసినా కుట్రలు పన్నినా వాటిని చేధించి ప్రాజెక్ట్‌కు గ్రీన్‌సిగ్నల్ తెచ్చుకున్నామన్నారు. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా అభివృద్ధి చేయడానికి ముఖ్యమంత్రి ఖాళీలను భర్తీ చేశారన్నారు. 2638 మంది వ్యవసాయ విస్తరణ అధికారులను నియమించామన్నారు. వ్యవసాయ ఉత్పత్తుల ద్వారా గ్రామాల్లో మహిళలకు కుటీర పరిశ్రమలు కూడా ఇవ్వబోతున్నామన్నారు. వారు తయారు చేసే ఉత్పత్తులను సూపర్ మార్కెట్‌ల ద్వారా కూడా అమ్మకాలు చేయిస్తామని అన్నారు. రైతులు ఎరువులు, విత్తనాల కోసం ఇబ్బందులు పడకుండా గ్రామంలోనే పంటలపై ప్రణాళికబద్ధంగా నిర్ణయాలు చేయడానికి రైతు గ్రామ సమాఖ్యలను, మండల సమన్వయ సమితిలను ఏర్పాటు చేస్తామని ఇందుకు రూ.15 లక్షలతో గ్రామ సమావేశ మందిరాలను నిర్మిస్తామని అన్నారు. రైతులు ఉద్యానవన పంటలపై దృష్టి పెట్టాలని ఇందుకు రూ.వెయ్యి కోట్లు నాబార్డు రుణం కూడా వచ్చిందని అన్నారు. ఎస్సీ, ఎస్టీలకు వందశాతం, బడుగు బలహీనవర్గాలకు 90 శాతం, ఇతరులకు 80 శాతం రుణాలు అందిస్తామని తెలిపారు. కూరగాయల సాగుతో లాభాలు ఉన్నాయని వివరించారు. ఆత్మహత్యలు లేని ఆత్మగౌరవం గల తెలంగాణగా నిలవాలని కోరారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సంక్షేమ పథకాలకు 44 వేల కోట్లు ఖర్చు చేస్తున్నారని అన్నారు. కేసీఆర్ కిట్‌ను చూపిస్తూ ఆడపడుచులకు ఎంతో ఉపయోగమో వివరించారు. రైతులకు వచ్చే ఖరీఫ్ నుంచి ప్రభుత్వమే ఎకరానికి రూ.4 వేల చొప్పున పెట్టుబడిని అందించబోతోందన్నారు. ఇంటింటికి వెళ్లి వ్యవసాయ అధికారులు సర్వేలు చేపడుతున్నారని అన్నారు. కులవృత్తులను ప్రోత్సహించడానికి గొర్రెల అభివృద్ధి పథకం, చేపల పెంపకం చేపట్టామన్నారు. రైతుల భూ సమస్యలను పరిష్కరించేందుకు భూరికార్డుల పరిశీలన కూడా చేస్తామన్నారు.

ఈ సమావేశంలో ఎంపీ వినోద్‌కుమార్, జడ్పీ చైర్మన్ తులఉమ, ఎమ్మెల్యే రమేష్‌బాబు, టెస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు, కలెక్టర్ కృష్ణభాస్కర్, వ్యవసాయ యూనివర్సిటీ వైస్‌చాన్సలర్ ప్రవీణ్‌రావు, మాజీ ఎమ్మెల్యే ఉచ్చిడి మోహన్‌రెడ్డి, డీఆర్వో శ్యాంప్రసాద్‌లాల్, ఆర్డీవో పాండురంగ, సెస్‌చైర్మన్ దోర్నాల లక్ష్మారెడ్డి, గ్రంథాలయ చైర్మన్ అకునూరి శంకరయ్య, జడ్పీటీసీ పూర్మాణి మంజుల, మున్సిపల్ చైర్‌పర్సన్ సామల పావని, ఏఎంసీ చైర్మన్ జిందం చక్రపాణి, జడ్పీటీసీలు శరత్‌రావు, తోట ఆగయ్య, సిద్ధం వేణు, ఎంపీపీలు జూపల్లి శ్రీలత, అక్కరాజు శ్రీనివాస్, గంగసాయవ్వ, సుజాత, మాజీ ఎంపీపీ గోపాల్‌రావు, సర్పంచ్ అగ్గిరాములు, మాజీ సెస్ చైర్మన్లు రామారావు, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.





మాట్లాడుతున్న మంత్రి పోచారం శ్రీనివాసరెడ్డి, మంత్రి పోచారానికి జ్ఞాపిక అందిస్తున్న కేటీఆర్

26న ప్రాజెక్ట్‌లపై ప్రజాభిప్రాయ సేకరణ

● మంత్రి కేటీఆర్

ఆంధ్రజ్యోతి సిరిసిల్ల : కాళేశ్వరం ఎత్తిపోతల పథకం ద్వారా జిల్లాలో 2 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని.. ఈ ప్రాజెక్ట్‌లపై ఈ నెల 26న గంభీరావుపేట మండలం నర్మాల వద్ద ప్రజాభిప్రాయ సేకరణకు కేంద్ర బృందం రాబోతుందని పురపాలక ఐటీ శాఖమంత్రి కేటీఆర్ శుక్రవారం తెలిపారు. సిరిసిల్ల నియోజకవర్గంలోని రైతులు ప్రజలు అభిప్రాయ సేకరణలో పాల్గొన్ని ప్రాజెక్ట్‌లు కావాలని గట్టిగా చెప్పాలని అందుకు సంబంధించిన వివరాలు అధికారులు ప్రకటిస్తారని చెప్పారు. మండలాల వారీగా రైతలందరూ రావాలని కోరారు.

ఉమ్మడి పరీక్షల విభాగం జిల్లా అధ్యక్షుడిగా డీఈవో రాధాకిషన్

సిరిసిల్ల టౌన్: ఉమ్మడి పరీక్షల విభాగం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడిగా జిల్లా విద్యాధికారి రాధాకిషన్ శుక్రవారం ఎంపికయ్యారు. ఉమ్మడి పరీక్షల జిల్లా అధ్యక్షుడుగా రాధాకిషన్‌తో పాటు ఉపాధ్యక్షుడుగా పరబ్రహ్మమూర్తి, కార్యదర్శిగా ఈ రామ్మోహన్‌రావు, సహాయ కార్యదర్శిగా కె వేణు, సభ్యులుగా ఫహీమోద్దీన్, రామచందర్‌రావు, సుహాసిని, విఠల్‌నాయక్, ప్రభావతి, గోవర్ధన్, సూర్యనారాయణ, శ్యామల, జాక్విలిన్, రవిచందర్‌రావు, ఎక్స్‌అఫీషియో సభ్యులుగా ఎంఈవో రాజయ్య, ఆడెపు సుదర్శన్, శ్రీనివాస్, అబ్దుల్ హాజీమ్ ఎంపికయ్యారు. వీరు మూడు సంవత్సరాలపాటు పదవిలో కొనసాగుతారు.

బద్దిపోచమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తజనం



అమ్మవారి దర్శనం కోసం నెత్తిన బోనాలతో నిలుచున్న భక్తులు

వేములవాడ టౌన్ : వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి వారి ఆలయానికి అనుబంధ ఆలయమైన బద్దిపోచమ్మ ఆలయానికి శుక్రవారం భక్తుల తాకిడి పెరిగింది. వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చిన భక్తులు శ్రీ రాజరాజేశ్వరస్వామిని దర్శించుకొని అమ్మవారికి బోనం సమర్పించారు. భక్తులు నెత్తినభోనంతో డప్పుచప్పుళ్లతో ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి చేరుకొని నైవేద్యాన్ని సమర్పించారు. పెద్దఎత్తున భక్తులు బోనాలతో రావడంతో చాలాదూరం వరకు క్యూలైన్‌లో నిలబడాల్సి వచ్చింది.

2న మహారాష్ట్ర గవర్నర్ రాక

కోనరావుపేట: వచ్చేనెల 2న మహారాష్ట్ర గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్‌రావు రాజన్న సిరిసిల్ల జిల్లాకు వస్తున్నారని కోనరావుపేట మండల బీజేపీ అధ్యక్షుడు గోపాడి సురేందర్‌రావు తెలిపారు. నాగారంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సురేందర్‌రావు మాట్లాడుతూ కోనరావుపేట మండలం నాగారం గ్రామంలో సెప్టెంబర్‌లో ప్రారంభమయ్యే ఉచిత వృత్తి విద్య కోర్సులను విద్యాసాగర్‌రావు ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కరీంనగర్ బోయినపల్లి వినోద్‌కుమార్, వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్‌బాబు ఈ కార్యక్రమానికి హాజరవుతారన్నారు. మహారాష్ట్ర గవర్నర్ విద్యాసాగర్‌రావు మండలంలోని నాగారం గ్రామంలో పుట్టి పెరగడంతో ఆ గ్రామానికి వస్తున్న సందర్భంగా మండలవాసులు ఆయన రాకకోసం ఎదురుచూస్తున్నారు.

స్టడీ టూర్‌కు బయల్దేరిన మార్కెట్ కమిటీ సభ్యులు..



ఢిల్లీకి బయల్దేరిన మార్కెట్ కమిటి పాలక వర్గం సభ్యులు..

గంభీరావుపేట : గంభీరావుపేట మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు శుక్రవారం స్టడీ టూర్‌కు బయల్దేరి వెళ్లారు. స్టడీ టూర్‌లో భాగంగా ఢిల్లీ, ఆగ్రాను మార్కెట్ కమిటీ పాలక వర్గ సభ్యులు సందర్శించనున్నారు. ఢిల్లీలో మార్కెట్ వ్యవసాయ మార్కెట్ పరిస్థితిగతులను పరిశీలించనున్నారు. ఈ స్టడీ టూర్ 5 రోజుల పాటు కొనసాగనుంది. స్టడీ టూర్‌కు బయల్దేరిన వారిలో మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు గోగు లింగమ్‌యాదవ్, డైరెక్టర్లు హైమద్, నాగరాజు, ఎల్లం, రాజేందర్, హన్మండ్లు, పాపారావు, అనిల్‌రావు, హన్మంతరెడ్డి, కార్యదర్శి రాజేందర్, సిబ్బంది మధు, బాలయ్య తదితరులు ఉన్నారు.

ఉద్యోగుల హక్కులను కాలరాసేలా సీపీఎస్ విధానం

- డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రాజేశ్వర్‌రావు

ఇల్లంతకుంట : ఉద్యోగుల హక్కులను కాలరాసేలా ఉన్న సీపీఎస్ విధానాన్ని వెంటనే ఎత్తివేయాలని డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రాజేశ్వర్‌రావు పేర్కొన్నారు. మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో శుక్రవారం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. రాజేశ్వర్‌రావు మాట్లాడుతూ అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పదవీవిరమణ అనంతరం భద్రత లేకపోవడంతో ఉద్యోగులు మానసిక వేదనకు గురయ్యే అవకాశం ఉందన్నారు. వచ్చెనెల 1న జరిగే నిరసన ప్రదర్శనను విజయవంతం చేయాలని కోరారు. సమస్యల పరిష్కారం కోసం డీటీఎఫ్ నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. మండలశాఖ అధ్యక్షుడు తూముకుంట నరేందర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి రామేశ్వర్‌రెడ్డి, సంఘబాధ్యులు జలెందర్‌రెడ్డి, అశోక్, రాజిరెడ్డి, శ్రీనివాస్, రవీందర్‌రావు, అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

జిల్లాలో వర్షం

● గొడుగులతో మంత్రుల పర్యటన

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల : ముఖం చాటేసిన వర్షాలు మళ్లీ పలకరించడంతో రైతుల్లో కాస్తా ఆనందం వెల్లివిరిసింది. శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లాలో 13 మండలాల్లో సగటున స్వల్పంగా (0.6 సెంటీమీటర్ల) వర్షం పడింది. చందుర్తిలో 2.1 సెంటీమీటర్ల వర్షం కురవగా రుద్రంగిలో 0.4 సెం.మీలు వేములవాడలో 1.05, బోయిన్‌పల్లిలో 1.20, వేములవాడ అర్బన్‌లో 0.25, సిరి సిల్లలో 0.43, కోనరావుపేటలో 0.20, ఎల్లారెడ్డిపేటలో 0.25, గంభీరావుపేటలో 0.25, ముస్తాబాద్‌లో 0.43, తంగళ్లపల్లిలో 1.0సెం.మీ వర్షం నమోదైంది. వివిధ అభివృద్ధి పనుల కోసం మంత్రులు పోచారం శ్రీనివాసరెడ్డి, కేటీఆర్‌లు వర్షంలోనే గొడు గులు పట్టుకొని పర్యటించారు. సభ జరుగుతుండగానే వర్షం పడడంతో జనం ఇబ్బందులు పడ్డారు.



వర్షంలో వెళుతున్న మంత్రులు

ఆడబిడ్డలకు అండగా ప్రభుత్వం

● రూ. 75 లక్షల కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ ● ఎమ్మెల్యే డాక్టర్ చెన్నమనేని రమేష్‌బాబు



చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రమేష్‌బాబు

వేములవాడ టౌన్ : తెలంగాణలో ఉన్న ఆడబిడ్డలకు అండగా ఉండేందుకే రాష్ట్ర ప్రభుత్వం కల్యాణలక్ష్మి పథకాన్ని సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టారని వేములవాడ ఎమ్మెల్యే డాక్టర్ చెన్నమనేని రమేష్‌బాబు అన్నారు. స్థానిక సంగీత నిలయంలో శుక్రవారం అర్హులైన లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ గత ప్రభుత్వాల హయాంలో బడుగు, బలహీనవర్గాల ప్రజలు ఆడపిల్ల పెళ్లి చేయా లంటే ఎంతో ఇబ్బంది పడేవాళ్లని పేర్కొన్నారు. కానీ తెలంగాణ ప్రభుత్వం మధ్యతరగతి ప్రజలు.. ఆడపిల్ల పెళ్లి చేసేందుకు ఇబ్బందులు పడవద్దని. ఈ పథకం ప్రవేశపెట్టిందన్నారు. వేములవాడ నియోజకవర్గంలోని 150 మంది లబ్ధిదారులకు రూ.75 లక్షలు అందించడం ఆనందంగా వుందన్నారు. ఈ పథకం ద్వారా బీసీ, ఎస్సీ, మైనార్టీ ఆడపడుచులు ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. రానున్న రోజుల్లో ప్రజలకు మరిన్ని సంక్షేమ పథకాలు అందు బాటులోకి తెచ్చేందుకు రాష్ట్రప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందని అన్నారు. మార్క్‌ఫెడ్ చైర్మన్ లోకా బాపురెడ్డి, తహసీల్దార్ నక్క శ్రీనివాస్, జడ్పీటీసీ గుడిసే శ్రీకాంత్, పట్టణ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు, చందుర్తి సెస్ డైరెక్టర్ అల్లాడి రమేష్, నగర పంచాయతీ చైర్‌పర్సన్ నామాల ఉమ, నాయకులు గడ్డం హన్మాండ్లు, పొలాస నరేందర్, గుడిసే విష్ణు పాల్గొన్నారు.

ట్రెండ్




న్యూ లుక్.. నయా మోడల్

● అదరగొడుతున్న వాష్‌బేసిన్లు


● వివిధ రకాలలో రెజీన్‌బౌల్స్, గ్లాస్‌బౌల్స్, పవర్‌ట్యాప్స్, డైవర్ట్‌ట్యాప్స్‌ల అమ్మకాలు


గణేశ్‌నగర్: మారుతున్న కాలానికి అనుకూలంగా ఇంటీరియర్స్‌కు ప్రాధాన్యం పెరుగుతోంది. ప్రతి ఒక్కరు తమ ఇంటిని, కార్యాలయాన్ని కొత్త లుక్‌లో ఉండేలా చూసుకుంటున్నారు. ప్రస్తుతం రకరకాల వాష్‌బేసిన్స్, పవర్‌ట్యాప్స్, డైవర్ట్‌ట్యాప్స్ అందుబాటులోకి వచ్చాయి. ఉన్నత, మధ్యతరగతి ప్రజలు ముందస్తుగానే ప్రణాళికతో నిర్మించుకునే ఇంటిలో అందంగా ఉండేందుకు వాష్‌బేషన్‌లను వాటికి అనుకూలమైన ట్యాప్స్‌ను అమర్చుకొనేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. ఎల్టా, నేషియన్, క్లిమాసింక్, కన్‌వేక్షన్, నిమా, డెస్సా ఆఫ్ పెడల్ స్టాల్స్ లాంటి వాష్‌బేషన్‌లు, డ్యూరవిట్ వంటి ఇంపోర్ట్‌టెడ్ ఐటమ్స్ కూడా కరీంనగర్‌లో లభ్యమవుతున్నాయి. గ్రానైట్ రాయి పైన పెట్టేందుకు అందమైన రెజీన్‌బౌల్స్, గ్లాస్‌బౌల్స్‌తో పాటు పవర్‌ట్యాప్స్, డైవర్ట్‌ట్యాప్స్ వివిధ మోడల్స్‌లో కస్టమర్స్‌ను ఆకట్టుకునే విధంగా షాప్ యజమానులు అందుబాటులో ఉంచుతున్నారు. మామూలు వాష్‌బేషన్ రూ. 1,100 నుంచి 13 వేల వరకు అందుబాటులో ఉండగా బ్రాండెడ్, ఇంపోర్ట్‌టెడ్ వాటికి ధరలు వేలలో ఉండడం అతిశయోక్తి కాదు. పవర్‌ట్యాప్స్, డైవర్ట్‌ట్యాప్స్ వివిధ రకాల్లో ఉన్నటువంటి ట్యాప్స్ సుమారు 5 వేల రూపాయల నుంచి ఆపై చిలుకు ధరల్లో అందుబాటులో ఉన్నాయి. జిల్లా కేంద్రాల్లో స్టార్ హోటల్స్, రెస్టారెంట్స్‌లలో అందరిని ఆకట్టుకునేందుకు ఇంపోర్ట్‌టెడ్ వాష్‌బేసిన్లు, ట్యాప్స్ ఏర్పాటు చేస్తున్నారు. కరీంనగర్‌లో ప్రతీ ఒక్క ఇంపోర్ట్‌టెడ్ బ్రాండెడ్ ఐటమ్స్ అందుబాటులోకి రానున్నట్లు షాపు యజమానులు తెలిపారు. ప్రస్తుతం గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం కస్టమర్స్ కొత్తధనం కోసం ఎరురి చూస్తూ బ్రాండెడ్ ఐటమ్స్‌ను కోరుకుంటున్నారని ,వారికి అందుబాటులోకి తక్కువ ధరలకే బ్రాండెడ్ ఐటమ్స్ అందుబాటులో ఉంచుతున్నామంటున్నారు.











నాణ్యత గల వాష్‌బేసిన్లే అడుగుతున్నారు..

జి అనంతరెడ్డి, లక్ష్మి డీలర్స్ షాపు యజమాని

గత సంవత్సరం కన్నా ఈ సంవత్సరం అమ్మకాలు బాగున్నాయి. ఆనందంగా ఉంది. కస్టమర్లు వారికి నచ్చిన విధంగా వాష్‌బేసిన్లు, ట్యాప్స్‌లను వివిధ బ్రాండెడ్ కంపెనీలే అందుబాటులో ఉంచాం. హంథికేర్, జాకీవార్ లాం టి బ్రాండెడ్ కంపెనీల వాష్‌బేసిన్లు ఢిల్లీ, హైదరాబాద్ నగరాల నుంచి తీసుకొచ్చి వినియోగదారులకు అందిస్తున్నాం అమ్మకాలు పెరగడంతో ఆనందంగా ఉంది.



కొండపై గల కనకసోమేశ్వర ఆలయం వ్యూ


కమనీయం...

కనక సోమన్న కొండ అందాలు...


సోమన్న కొండపై గల ప్రకృతి అందాలు భక్తులు, పర్యాటకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి... మెట్‌పల్లి డివిజన్‌లో అతిపెద్ద కొండపై కొలువైన కనకసోమేశ్వరుడిగా పేరుగావిస్తున్న సోమేశ్వరుడిని దర్శించుకోవడానికి వచ్చే భక్తులకు పచ్చని వాతావరణం కనవిందు చేస్తోంది. గుట్ట ఎక్కే నుంచి మొదలు, మధ్య మధ్యలో, గుట్ట ఎక్కిన తరువాత కిందకు చూస్తే కనిపించే ప్రకృతి భక్తులను ఆకట్టుకుంటోంది. కొండ అందాలను 'ఆంధ్రజ్యోతి' తన కెమెరాలో ఇలా బంధించింది. -మల్లాపూర్



సోమేశ్వర దేవస్థానం



కొండ చుట్టూ ప్రకృతి అందాలు




ఆలయానికి వెళ్లే దారి




గుట్ట చుట్టూ పరుచుకున్న పచ్చదనం





ఆలయానికి వస్తున్న భక్తులు



చూపు తిప్పనివ్వని అందాలు...

నిజాం నిర్మించిన భవనం..

కళావిహీనం..

● శిథిలావస్థలో అనంతారం అతిథి గృహం... ● విలువైన ఫర్నీచర్ అపహరణ


ఇల్లంతకుంట : నిజాం ప్రభువుల కాలంలో నిర్మించిన అతిథి గృహం పాలకుల నిర్లక్ష్యం వల్ల శిథిలావస్థకు చేరుకుంది. అందులోని విలువైన వస్తువులు అపహరణ గురయ్యాయి. రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని అనంతారం గ్రామంలో 1960వ సంవత్సరంలో అతిథిగృహాన్ని నిర్మించారు. గ్రామంలో ప్రాజెక్టు నిర్మాణ సమయం లో అధికారులు ఈ అతిథి గృహంలోనే ఉండేవారు. గతంలో ఈ ప్రాంతానికి ఏ అధికారి, నాయకుడు వచ్చినా అతిథి గృహంలోనే బస చేసేవారు. 2 ఎకరాల విస్తీర్ణంలో ఉండే అతిథి గృహ ఆవరణలోనే పోలీస్‌స్టేషన్ ఉండేది.. ఆర్‌అండ్‌బీ అధికారుల నిర్లక్ష్యం, స్థానిక ప్రజాప్రతినిధుల అలసత్వం వల్ల అతిథిగృహం నిరాదరణకు గురయ్యింది. దీంతో ఇందులో ఉన్న విలువైన టేకు మంచాలు, కుర్చీలు, ఇతర వస్తువులు అపహరణకు గురయ్యాయి. గ్రామస్థులు అనేక సార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకపోయినా పట్టించుకునే వారు కరువయ్యారు. అతిథి గృహంలో ఉండే వాచ్‌మెన్‌ను సైతం ప్రాజెక్టుకు అనుసంధానం చేశారు. దీంతో ఆ గృహాన్ని పట్టించుకునేవారు కరువయ్యారు. మండలంలోని అనంతగిరి సమీపంలో రిజార్వాయర్ నిర్మిస్తున్న ప్రభుత్వం అనంతారం అతిథి గృహాన్ని కూడా బాగుచేసినట్లయితే ఉపయోగకరంగా ఉంటుందని మండలవాసులు అభిప్రాయపడుతున్నారు.



శిథిలావస్థకు చేరిన అతిథి గృహం

అథితి గృహాన్ని బాగుచేయాలి


చల్ల నారాయణ, మాజీ నీటివినియోగదారుల సంఘ అధ్యక్షుడు



శిథిలావస్థలో ఉన్న అతిథి గృహాన్ని బాగుచేయాలి. మండలానికి ఉన్నత స్థాయి ప్రజాప్రతినిధులు, అధికారులు వచ్చినప్పుడు బాగా ఉపయోగపడుతుంది. నిజాం ప్రభువుల కాలంలో నిర్మాంచిన భవనం శిథిలమై పోవడం బాధాకరం. భవనంలోని ఫర్నీచర్ అపహరణకు గురయ్యింది. స్థానిక ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ దృష్టికి తీసుకువెళ్లాం.

గత వైభవాన్ని పునరుద్ధరించాలి

బొల్లం రేణుక, సర్పంచ్ అనంతారం



అతిథి గృహానికి పూర్వవైభవం తీసుకరావాలి. మరమ్మతులు చేపడుతామని ఇచ్చిన హామీలు నెరవేరలేదు. అతిథి గృహాన్ని బాగుచేస్తే సమావేశాలు నిర్వహించుకోవడానికి అనుకూలంగా ఉంటుంది. అనంతగిరి రిజర్వాయర్‌కు సమీపంలో ఉండటం వల్ల ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

నిరుపయోగంగా విశ్రాంతి భవనం

● మాయమైన ఫర్నీచర్ ● పట్టించుకోని అధికారులు

ధర్మారం : ధర్మారం మండల కేంద్రంలో రాష్ట్ర రహదారి పక్కన నిర్మించిన పంచాయతీరాజ్ శాఖ విశ్రాంతి భవనం వృథాగా ఉంది. 15 ఏళ్ల క్రితం అతిథి గృహాన్ని ప్రారంభించిన అతిథులకు ఏమాత్రం ఉపయోగపడడం లేదు. కనీసం పట్టించుకున్న వారే కరువయ్యారు. మండల కేంద్రంలో 10లక్షల రూపాలతో నిర్మించిన విశ్రాంతి భవనాన్ని 2002వ సంవత్సరంలో అప్పటి అటవీ శాఖ మంత్రి అయ్యన్నపాత్రుడు ప్రారంభించారు. అప్పటి నుంచి అతిథి గృహాన్ని వినియోగంలోకి తీసుకురాలేదు. ఈ అతిథి గృహాన్ని అధికారులు పట్టించుకోకపోవడంతో శిథిలావస్థకు చేరింది. ఈ భవనం ఉన్నప్పటికీ మంత్రులు, జిల్లా ఉన్నతాధికారులు సైతం ఉపయోగించలేదు. అకస్మికంగా మండల పర్యటనకు వచ్చిన మంత్రులు, ఉన్నతాధికారులు, రాజకీయ పార్టీల నాయకుల ఇళ్లల్లోకి వచ్చి వెళ్తున్నారు. దీంతో సామాన్య ప్రజలు వారిని కలసి సమస్యలను విన్నవించలేకపోతున్నారు.

అదే విధంగా అతిథి గృహంలోని ఫర్నీచర్ మాయమైంది. ఈ ఫర్నీచర్ గురించి అనేక సార్లు మండల స్థాయి అధికారులకు విన్నవించినా పట్టించుకోలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మూడు నెలలకొక సారి జరిగే మండల సర్వసభ్య సమావేశాల్లో చాలాసార్లు ఈ అతిథి గృహం గురించి చర్చిస్తున్నా ఫలితం కానరావడంలేదు. వృథాగా ఉంటున్న ఈ అతిథి గృహంలో ఎక్కవగా పంచాయితీలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అథితి గృహంలో అన్ని సౌకర్యాలు కల్పించి వినియోగంలోకి తీసుకురావాలని మండల ప్రజలు కోరుతున్నారు.





వృథాగా ఉన్న విశ్రాంతి భవనం

వినియోగంలోకి తీసుకురావాలి

సిరిపురం సత్యనారాయణ, ట్రస్మా నాయకుడు



వృథాగా ఉంటున్న గెస్ట్‌హౌస్‌ను వినియోగంలో తీసుకురావాలి. మండల పర్యటనుకు వచ్చిన మంత్రులు, ఉన్నతాధికారులకు ఈ గెస్ట్‌హౌస్ ఎంతో ఉపయోగపడుతుంది. అం తేకాకుండా ప్రైవేట్ సమావేశాలకు కూడా అ నువుగా ఉంది. అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడేలా అధికారులు చర్యలు తీసుకోవాలి. గతంలో కూడా ఇక్కడి గెస్ట్‌హౌస్‌ను వినియోగంలోకి తీసుకురావాలని ఉన్నతాధికారులకు తెలియజేశాం. ఇప్పటికైనా చర్యలు చేపట్టాలి.

మరమ్మతు చేయాలి

కాంపెల్లి రాజేశం, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు



ఈ అతిథి గృహాన్ని పూర్తి సాయిలో మరమ్మతు చేయించి అందులో ఫర్నీచర్ ఏర్పాటు చేయాలి. అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకొని రాష్ట్ర రహదారిపై అందిరికి ఉపయోగపడేలా ఉన్న గెస్ట్‌హౌస్‌ను వినియోగించాలి.మండలానికి మంత్రులు వచ్చినప్పుడు వారికి వినతిపత్రాలు సమర్పించలేక పోతున్నాం. ఇందుకోసం చర్యలు తీసుకోవాలి.

జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లాం

చంద్రప్రకాష్, ఇన్‌చార్జి ఎంపీడీవో



పంచాయతీరాజ్ గెస్ట్‌హౌస్‌ను వినియోగంలోకి తీపుకురావడం కోసం ఉమ్మడి జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. ఇటీవల ఉమ్మడి జడ్పీ సీఈవో ఆకస్మిక తనిఖీ చేసిన సమయంలో దృష్టికి తీసుకెళ్లాం. వినియోగంలోకి తీసుకురావడానికి మరమ్మతుల కోసం నిధులు కేటాయిస్తామని చెప్పారు. ప్రస్తుతం గెస్ట్‌హౌస్‌లో ఫర్నీచర్, మరమ్మతులకు కోసం ఎన్ని నిధులు అవసరమో అంచనా వేసి మళ్లీ ప్రభుత్వానికి నివేదిస్తాం.

జంబ్లింగ్ వర్డ్స్

1. LBOD ▶........................
2. SGNI ▶........................
3. FTLI ▶........................
4. CPYO ▶........................

జంతర్‌మంతర్

1. విలయంద్యా ▶........................
2. వేశంమాస ▶........................
3. కాగారారం ▶........................
4. వాదేయంల ▶........................


చెప్పగలరా?

ఆదిలో ఉన్నా
కానీ మదిలో లేను
యుగంలో ఉన్నా
కానీ సగంలో లేను
నీవులో ఉన్నా కానీ నీరులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో
చెప్పగలరా?

సూక్తి

తెలియని
విషయం గురించి
మాట్లాడటం అంటే -
నీ అవివేకాన్ని
బయటపెట్టుకోవడమే!

చుక్కలు కలపండి



World Photography Day

స్మైల్ ప్లీజ్





ఇంటి
పండుగైనా.. బంధువుల ఇంట వేడు
కైనా.. నలుగురు కలిసిన ఏ వేళైనా.. ఫొటో
క్లిక్‌మంటుంది. అందమైన జ్ఞాపకం కెమెరా
కన్నుల్లో మరింత అందంగా ముస్తాబవుతుంది.
ఎన్నో భావాలకు, మరెన్నో మధురానుభూతులకు సాక్ష్యంగా
నిలిచేది ఫొటో. ప్రకృతి అందాలు, పక్షుల సోయగాలు, సెలయేళ్ల
హొయలు, నదీనదాల పరవళ్లు, ఆకాశ అద్భుతాలు, నేలమ్మ
ఆనందాలు.. అన్నింటినీ ఇట్టే బంధించేస్తుంది
కెమెరా. ఇప్పుడెందుకు ఫొటో ముచ్చట్లు
అంటే.. ఈ రోజు 'ప్రపంచ
ఫొటోగ్రఫీ దినోత్సవం'!

సెల్ఫీ.. సెన్సేషన్ సృష్టించినా.. గ్రూపీ.. గ్రూపులు కట్టినా.. ఫొటోకు సాటి రావు. మానవ జీవితంలో ఫొటోగ్రఫీకి విడదీయలేని అనుబంధం ఉంది. దానికి శతాబ్దాల చరిత్ర ఉంది. 18వ శతాబ్దంలో పారిస్‌లో నలుపు, తెలుపులతో ప్రారంభమైన ఫొటోగ్రఫీ కాలక్రమంలో రంగులు అద్దుకుంటూ కొత్తపుంతలు తొక్కుతోంది.

రెండు గ్రీకు పదాల కలయికే 'ఫొటోగ్రఫీ'. ఫొటో అంటే కాంతి, గ్రఫీ అంటే గీయడం అని అర్థాలు. 'ఫొటోగ్రఫీ' అంటే.. కాంతితో చిత్రాన్ని గీయడం.

ఫ్రాన్స్‌కు చెందిన లూయిస్ జె.ఎమ్. డాగ్యూరే, జోసెఫ్ నైస్‌ఫొరెలు 1837లో 'ఫొటోగ్రఫీ ప్రాసెస్'ను ప్రపంచానికి పరిచయం చేశారు. 'ఫ్రెంచ్ అకాడమీ ఆఫ్ సైన్సెస్' డాగ్యూరే రూపొందించిన 'ఫొటోగ్రఫీ ప్రాసెస్'ను అధికారికంగా గుర్తించింది. ఆ తర్వాత 1839, ఆగస్టు 19న ఫ్రాన్స్ ప్రభుత్వం 'ఫొటోగ్రఫీ ప్రాసెస్' పేటెంట్ హక్కులను సొంతం చేసుకుని, ప్రపంచానికి ఉచిత బహుమతిగా అందించింది. అందుకే ప్రతి ఏటా ఆగస్టు 19న ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం జరుపుతున్నారు.

మనదేశంలో 1857 వరకు ఫొటోగ్రఫీ అందుబాటులోకి రాలేదు. 1977 ముందు వరకు బ్రిటీష్ వాళ్లు, జమీందారులు, సిపాయిలు మాత్రమే ఫొటోలు తీసుకునేవారు. ఆ తర్వాత ఇది సామాన్యులకు అందుబాటులోకి వచ్చింది. లాలా దీనదయాళ్ భారత్‌లో తొలిసారిగా 'ఫొటోగ్రఫీ'కి శ్రీకారం చుట్టారు.

1860లో నలుపు, తెలుపు రంగుల ఫొటోలు కాస్త రంగుల్లోకి మారిపోయాయి. జేమ్స్ క్లార్క్ మ్యాక్స్‌వెల్ 'కలర్ ఫొటో'లకు ప్రాచుర్యం తెచ్చాడు.

- 1988లో మొదటి డిజిటల్ కెమెరా (ఫ్యూజీ డీఎస్-1పీ) అందుబాటులోకి వచ్చింది. ఫొటోను కంప్యూటరైజ్డ్ ఫైల్‌లో నిక్షిప్తం చేసుకునే సౌకర్యం వచ్చింది.
- మొదటి డిజిటల్ కెమెరాలో 1.4 మెగా పిక్సల్స్ మాత్రమే ఉండేది. ఆ కెమెరా ధర 10 వేల డాలర్లు.

స్మార్ట్ ఫోన్ రాక ముందు... ఎంతోమంది మెడలో కెమెరా వేసుకుని, లెన్స్ జూమ్ చేస్తూ.. తమకు ఇష్టమైన వాటిని ఫొటోలు తీస్తుండేవారు. అదో గొప్ప కళగా భావించేవారు. రాను రాను జనాలు కెమెరాలు కొనడం మానేశారు. కానీ ఆనాటి తరం కెమెరాల నుంచి ఈ నాటి అత్యాధునిక కెమెరాల వరకు అన్నింటికి చోటు కల్పిస్తూ హర్యానాలోని చక్కర్‌పుర్‌లో 'వింటేజ్ కెమెరా మ్యూజియం' ఇటీవలే ప్రారంభమంది. మనదేశంలోనే ఇది అతి పెద్దది కావడం విశేషం. దాదాపు ఇందులో 700 కెమెరాలు ప్రదర్శనకు ఉంచారు. 100 ఏళ్ల నాటి కెమెరాలను కూడా ఇక్కడ చూడొచ్చు. ఆదిత్యా ఆర్య అనే ఫొటోగ్రాఫర్ వీటిని సేకరించారు.




ప్రపంచంలోనే అతి ఎక్కువ ధర పలికిన కెమెరా 'డాగ్యురే టైప్'. ఇది 168 సంవత్సరాల క్రితం నాటిది. దీని ధర దాదాపు లక్షా ముప్పై రెండు వేల డాలర్లు కావడం విశేషం.

ఔనా!



కాకుల గుంపును **'మర్డర్'** అంటారు.

బొమ్మ గీయండి



మీకు తెలుసా?



ఉరుములకు ఆడవారి కన్నా మగవారే 5 రెట్లు ఎక్కువ ఉలిక్కిపడతారు.

టంగ్ ట్విస్టర్స్

1. How many yaks could a yak pack pack if a yak pack could pack yaks?
2. There's a sandwich on the sand which was sent by a sane witch.
3. There was a little witch which switched from Chichester to Ipswich.

నవ్వుల్ నవ్వుల్


టీచర్ : ఏమ్మా! రాణీ! స్కూలుకు ఇంత ఆలస్యంగా వచ్చావేమిటి?
రాణి : మా నాన్నగారు రోడ్డు చూసుకుంటూ వెళ్లమన్నారు టీచర్! రోడ్డంతా చూస్తూ వచ్చేసరికి ఈ సమయమైంది.
టీచర్ : !!!!!!!!!!

రంగులు అద్దండి



క్రాస్ వర్డ్

music sound voice sports
editing reports weather announce



జవాబులు

చెప్పగలరా? : ఆయువు
జంబ్లింగ్ వర్డ్స్ : 1. BOLD 2. SIGN 3. LIFT 4. COPY
జంతర్‌మంతర్ : 1.విద్యాలయం 2. సమావేశం
3. కారాగారం 4. దేవాలయం

విజయవంతమైన 2వ వారం



ASIAN LAXMIKALA CINEPRIDE - మూసాపేట్ 11.15,2.30,6.15,9.30
ASIAN GPR MULTIPLEX - కూకట్‌పల్లి 10.40,1.30,7.30,10.30
ASIAN అత్తాపూర్ 10.40,1.40,4.20,7.40,10.30
ASIAN RADHIKA కాప్రా 10.30,1.25,7.25,10.30
ASIAN SHIVA GANGA దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.00,9.00
ASIAN CINE SQUARE - ఉప్పల్ 10.30,1.30,4.40,7.20,10.20
ASIAN SHAH SHAHENSHAH ఎ/సి - చింతల్ 11.15,6.15
PRASADS 10.45,2.30,5.00,7.30,10.30
PVR INORBIT MALL 10.20,1.30,4.40,7.50,11.00
PVR RK COMPLEX బంజారాహిల్స్ - 10.30,7.30,11.00
PVR CENTRAL MALL ఎ/సి - 10.20,1.30,7.50,11.00
PVR FORUM MALL 10.20,11.15,1.30,4.40,7.50,10.20,11.00
INOX GVK 11.15,1.00,4.10,7.25,10.40
INOX 10.50,12.55,4.00,7.05,10.10
BR Cinemas AMEERPET 10.10,4.00,7.10,10.20
Cinemas SHAMEERPET ఎ/సి - 10.50,4.30,7.10,10.30
Cinépolis KUKATPALLY 11.10,1.50,4.30,7.15,10.25
Cinépolis CCPL - MALKAJGIRI 10.10,1.15,4.20,7.25,10.30
Cinépolis ATTAPUR 10.40,1.40,4.20,7.40,10.30
TIVOLI SECUNDERABAD ఎ/సి - 1.20,7.00,10.15
Cine Planet కోంపల్లి 10.30,1.30,4.30,7.30,10.20
MIRAJ CINEMAS 11.30,2.30,8.00,11.00
ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ 2.00,6.15,9.00
HVK MULTIPLEX L.B.NAGAR 11.00,4.30,7.30,10.00
ASIAN - హన్మకొండ 10.40,1.40,4.40,7.30,10.25
GEETHA ASIAN - నిజామాబాద్ 10.30,1.30,4.20,7.20,10.30
- వరంగల్ 12.45,3.55,7.05,10.15
SVC ప్రతిమ - కరీంనగర్ 11.00,7.35

